KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :115 | మంగళవారం 25 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-



### ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై

# సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు..

● సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగించాలని సీఎం ఆదేశం ● సీనియర్ ఐఏఎస్ అధికారి నియామకానికి ఆదేశం ● కేంద్ర అనుమతులపై సీఎం దృష్టి

2 లో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సహాయక చర్యలను వేగంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రత్యేకించి, సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని సీఎస్‌ను (చీఫ్ సెక్రటరీ) ఆదేశించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించి, ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై తాజా సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు చేపట్టిన సహాయక చర్యల పురోగతిని అధికారులు సీఎం ముందు వివరించారు. రాష్ట్రంలో సహాయ చర్యలు నిరంతరంగా కొనసాగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సీఎం స్పష్టం చేశారు. సహాయక చర్యలను సమర్థంగా సమన్వయం చేయడం, ప్రణాళికాబద్ధంగా అమలు చేయడం కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేకంగా నియమించాలని చీఫ్ సెక్రటరీ ను సీఎం రేవంత్ ఆదేశించారు. దీనివల్ల సహాయ చర్యలు మరింత సత్వరంగా జరిగేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.

ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలకు సంబంధించి కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు త్వరగా తీసుకోవాలని సీఎం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సహాయక చర్యలు మరింత సమర్థంగా అమలయ్యేలా కేంద్రంతో సమన్వయం చేసుకోవడం కీలకం అని ఆయన అభిప్రాయపడ్డారు.



2 లో

# పెరగనున్న భూమి ధరలు..

మార్చి 31వ తేదీ లోపు లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) అప్లికేషన్లను స్వీకరించనున్నారు. ఈ తేదీలోపు అప్లికేషన్లు చేసుకున్న వారికి 25 శాతం రాయితీ ఇవ్వనున్నారు. ఒకవేళ ఇప్పుడు కాకుండా.. ఇల్లు కుట్టుకునే సమయంలో ఎల్ఆర్ఎస్ కావాలంటే.. 100 శాతం ఫీజు కట్టాల్సి ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో చిట్ చాట్‌లో మాట్లాడారు. త్వరలో భూ వ్యాల్యును కూడా పెంచబోతున్నట్లు ప్రకటించాడు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ సర్వేయర్‌ను నియమిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా.. 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్‌లకు ట్రైనింగ్ ఇచ్చి.. వారికి భూ సర్వే కొరకు అవకాశం కల్పిస్తామన్నారు.

అనుకున్న దాని కంటే కూడా ఎల్ఆర్ఎస్‌కు ఎక్కువ స్పందన ఉందని.. అయితే ఈ గడువును పెంచే ఆలోచన ఇప్పటికైతే లేదని మంత్రి తెలిపారు. అయితే అక్రమంగా లే అవుట్లను రిజిస్ట్రేషన్ చేసిన సబ్‌రిజిస్ట్రార్లు సస్పెండ్ అవుతున్నారన్నారు. ఎవరూ ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే దీనిని అమలు చేస్తున్నామన్నారు. భూముల రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి అన్నారు. భూమికి మ్యాప్ లేని వారికి కూడా సర్వే చేయించి.. నిర్ధారిస్తామని తెలిపారు. భూ భారతి అమల్లోకి వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయన్నారు.



## ‘సీఎం రేవంత్ ఎప్పుడూ ఫ్లైట్ మోడ్ లోనే ఉంటాడు’


సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఎప్పుడూ ఫ్లైట్ మోడ్ లోనే ఉంటాడంటూ విమర్శించారు కవిత. సోమవారం) మారెడ్డి జిల్లా పర్యటలో భాగంగా బాన్సువాడలో ఆమె మాట్లాడారు. ‘బాన్సువాడ బీఆర్ఎస్ గడ్డ. నాయకులు వస్తారు.. పోతారు.. పార్టీ మాత్రం ఉంటుంది. నేను, బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి లాంటి వారం బాన్సువాడకు అండగా ఉంటాం



2 లో

## కేబినెట్ విస్తరణ ! ఢిల్లీకి కాంగ్రెస్ నేతలు

2 లో



2 లో

## టెన్త్ పేపర్ లీక్ కేసులో 11 మంది అరెస్ట్..



## బెట్టింగ్ యాప్స్ కేసులో సెలబ్రిటీలకు ఊరట?

ఇటు సినీ రంగ ప్రముఖులను, అటు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లను హడలెత్తిస్తున్న బెట్టింగ్ యాప్స్ కేసులో సోమవారం కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటిదాకా 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే.

2 లో

## ఏ కారణంతో నన్ను సస్పెండ్ చేశారు..

● నా సస్పెండ్ పై ఇప్పటి వరకు బులిటెన్ ఇవ్వలేదు..

● తనను రావొద్దు అనడానికి ఎలాంటి పరిమితి ఉందంటూ ఆగ్రహం..

● ఏ కారణంతో నన్ను సస్పెండ్ చేశారని ప్రశ్నించిన మాజీంత్రి జగదీశ్ రెడ్డి..



బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఎమ్మెల్యే మీడియాతో చిట్ చాట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటి వరకు సస్పెండ్ పై బులెటిన్ ఇవ్వలేదని పేర్కొన్నారు. తనను రావొద్దు అనడానికి ఎలాంటి పరిమితి ఉంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బులెటిన్ ఇస్తే నేను రాను.. ఏ కారణంతో నన్ను సస్పెండ్ చేసారో అర్థం కావడం లేదు.. వారం నుంచి తనకు బులెటిన్ విడుదల చేయలేదు అని తెలిపారు. ఇక, ఇష్టారాజ్యంగా తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నాయని మండిపడ్డారు. పద్ధతి ప్రకారం అసెంబ్లీ నడవటం లేదు

2 లో

## ఆశా వర్కర్లు చేసిన నేరం అదేనా..?

● అభయహస్తం మేనిఫెస్టో ప్రకారం ఆశా వర్కర్ల వేతనాలు పెంచడం నేరమా?

● కేసీఆర్ ఆశా వర్కర్లకు గౌరవం ఇచ్చారు, కానీ కాంగ్రెస్ వారి హక్కులపై అణచివేత చేస్తోంది


● ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు గౌరవం ఇదేనా

● ఆశా వర్కర్ల పోరాటానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది

2 లో

## నేటిమాట

దేశ భద్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత కూడా.



సర్దార్ వల్లభాయ్ పటేల్



## సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందే బీఆర్ఎస్..

● పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయింది.. ● కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో.. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు.. ● సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందే బీఆర్ఎస్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

2 లో

## అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు..

## కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజం

కాంగ్రెస్ పాలనలో పల్లెలన్నీ ధ్వంసమవుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ధ్వజమెత్తారు. పల్లెలను పట్టించుకునే నాథుడు లేడు అని విమర్శించారు కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు.

అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయన్నారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుండి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.



2 లో



## ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నార్థకంగా మహిళల భద్రత

● మహిళల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది

● ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారింది

● మహిళలపై దాడులు పెరిగాయి, రేవంత్ రెడ్డికి షేమ్

2 లో

## పెరగనున్న భూమి ధరలు..మంత్రి కీలక వ్యాఖ్యలు..

**మొదటి పేజీ తరువాయి**

సాదాబైనామాలను తీసుకోం..

కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం 1.50 లక్షలు మాత్రమే కేంద్రం ఇస్తుంది. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. రూరల్ ఏరియాకు సంబంధించి కేంద్రం ఇంకా క్లారిటీ ఇవ్వలేదన్నారు. సాదాబైనామల విషయంలో కొత్త దరఖాస్తులను స్వీకరించబోమన్నారు. పాత దరఖాస్తులలో 13 లక్షల దరఖాస్తులను గత ప్రభుత్వం రిజక్ట్ చేసిందని ఆరోపించారు. రిజెక్ట్ చేసిన వారికి అపిలేట్ అథారిటిలో ఆపిల్ చేసుకోవచ్చన్నారు. ఇంకా మంత్రి మాట్లాడుతూ.. నాకు, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మధ్య ఎలాంటి సమస్య లేదన్నారు. నాకు ఏ ఎమ్మెల్యే తో సమస్య లేదని.. ఎమ్మెల్యే అనిరుద్ చెబుతున్న అభిమన్యు రెడ్డి అనే వ్యక్తి ఎవరో తనకు తెలియదన్నారు.

ఇదిలా ఉండగా.. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల్లో ఎలాంటి తప్పులు లేకుండా.. ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని.. అప్లికెంట్లు బిల్డింగ్ పర్మిషన్లు తీసుకునేలా ప్రోత్సహించాలని మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ కలెక్టర్లకు సూచించారు. ఫీజు చెల్లించిన అప్లికేషన్ల ప్రొసీడింగ్స్ జనరేట్ చేసి.. దరఖాస్తు దారులకు పంపాలని కలెక్టర్లకు ఆదేశించారు. అయితే.. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వెంటనే ప్రొసీడింగ్స్ ఇవ్వడం లేదంటూ కొంతమంది దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వ ఉత్వర్వుల్లో పది రోజుల వ్యవధిలో ప్రొసీడింగ్స్ ఇస్తామని చెప్పినా.. కొన్ని ప్రాంతాల్లో దరఖాస్తుదారులకు సందేహాలు తలెత్తుతున్న నేపథ్యంలో అధికారులు వారి సమస్యలకు పరిష్కారం చూపించాలన్నారు. ఇప్పటికీ ఫీజు చెల్లించని అప్లికెంట్లకు రెండో సారి ఫోన్ చేసి ఈ నెల 31లోగా ఫీజులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అప్లికేషన్లు పూర్తి చేసేందుకు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం నిర్వహించాలని ఆయన సూచించారు.

ఈ లే-అవుట్ క్రమబద్ధీకరణ పథకం ద్వారా రూ.8,800 కోట్ల ఆదాయాన్ని పొందాలని అధికారులు అంచనాలు రూపొందించారు. 2020 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 25 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 20 లక్షల మంది ఫీజు చెల్లించినా ఈ మొత్తం వస్తుందని అధికారులు భావిస్తున్నారు. గత సంవత్సరం ఆగస్టులో ఈ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా.. పెద్దగా పురోగతి కనిపించలేదు. ఈ నేపథ్యంలోనే గతంలో ఇచ్చి ఉత్తర్వుల్లో కొన్ని సవరణలు చేసి.. 25 శాతం రాయితీ అవకాశాన్ని కల్పించారు.

## సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందే బీఆర్ఎస్..

నల్లగొండ జిల్లాలో పర్యటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్టీవీతో మాట్లాడుతూ.. కేటీఆర్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు.. పార్లమెంట్ స్థానాల్లో డిపాజిట్ లు కోల్పోయారు అని మండిపడ్డారు. కేటీఆర్ కు SLBC ఎక్కడుందో కూడా తెలియదు అన్నారు. ప్రభాకర్ రావును విదేశాల్లో దాచిపెట్టింది బీఆర్ఎస్ అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఫోన్ ట్యాపింగ్ చేయరు.. అమెరికాకు పారిపోవాల్సిన అవసరం కాంగ్రెస్ నేతలకు రాదని చెప్పుకొచ్చారు.

## ఏ కారణంతో నన్ను సస్పెండ్ చేశారు..

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఎమ్మెల్యే మీడియాతో చిట్ చాట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటి వరకు సస్పెండ్ పై బులెటిన్ ఇవ్వలేదని పేర్కొన్నారు. తనను రావొద్దు అనడానికి ఎలాంటి పరిమితి ఉంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బులెటిన్ ఇస్తే నేను రాను.. ఏ కారణంతో నన్ను సస్పెండ్ చేసారో అర్థం కావడం లేదు.. వారం నుంచి తనకు బులెటిన్ విడుదల చేయలేదు అని తెలిపారు. ఇక, ఇష్టారాజ్యంగా తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నాయని మండిపడ్డారు. పద్దతి ప్రకారం అసెంబ్లీ నడవటం లేదు.. రాజ్యాంగ విలువలు, నిబంధనలు లేకుండా అసెంబ్లీ నడుస్తుంది అని జగదీశ్ రెడ్డి ఆరోపించారు.

ఇక, నన్ను సస్పెండ్ చేశారో లేదో ఇప్పటికీ ఆధారాలు లేవు అని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికీ రెండు సార్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి రిక్వెస్ట్ చేశారు.. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం అరచకత్వానికి పరాకాష్ట లాగా కనిపిస్తుంది.. రాజుల కాలంలో ఉన్నట్టు ఉంది తప్ప.. మంద బలంతో నడుపుతామంటే కుదరదు అని తెలిపారు. నాకు బులెటిన్ ఇవ్వాలి.. లేదంటే స్పీకర్ ను కలుస్తా.. రాతపూర్వకంగా నాకు ఇవ్వాలి అని ఆయన డిమాండ్ చేశారు.

# కేబినెట్ విస్తరణ !.. ఢిల్లీకి కాంగ్రెస్ నేతలు



తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనేతలకు పార్టీ హైకమాండ్ నుంచి పిలుపు వచ్చింది. ఈ క్రమంలోనే సీఎం రేవంత్‌తో పాటు పలువురు కీలక నేతలు ఢిల్లీ బయలుదేరారు. సోమవారం మధ్యాహ్నం.. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఢిల్లీకి పయనమయ్యారు. రాష్ట్ర కేబినెట్ విస్తరణ, భారత్ సంవిధాన్ కార్యక్రమాలకు సంబంధించి చర్చలు జరిపేందుకు కాంగ్రెస్ హైకమాండ్ నుంచి పిలుపు వచ్చినట్లు తెలుస్తోంది. సోమవారం సాయంత్రం 6 గంటలకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో వీళ్లు సమావేశం కానున్నారు.

ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీకి చేరుకున్నట్లు తెలుస్తోంది. అయితే తెలంగాణలో కేబినెట్ విస్తరణ ఎప్పుడు అనేది ఇంకా ప్రశ్నార్థకంగానే మారింది. రేవంత్ ప్రభుత్వం ఈ కేబినెట్ విస్తరణ ప్రక్రియను ప్రతీసారి వాయిదా వేస్తూ వస్తోంది. మరోవైపు బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్‌పై కేబినెట్ విస్తరణకు సంబంధించి విమర్శలు చేస్తూ వస్తోంది. పంచాయతీ ఎన్నికలకు ముందే కేబినెట్ విస్తరణ ఉంటుందా ? లేదా తర్వాత ఉంటుందా అనేది ఆసక్తికరంగా మారింది .

ఇదిలాఉండగా సీఎం రేవంత్ ఏప్రిల్‌లో జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15 నుంచి 23వ తేది వరకు జపాన్ పర్యటన చేయనున్నారు. ఒసాకాలో ఇండస్ట్రియల్ ఎక్స్‌పోలో ఆయన పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పెట్టబడుల కోసం వివిధ పారిశ్రామికవేత్తలను కలవనున్నారు. రేవంత్‌తో పాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు కూడా జపాన్‌కు వెళ్లనున్నారు. అయితే జపాన్ పర్యటన లోపే హైదరాబాద్‌లో డీలిమిటేషన్‌పై రేవంత్ సమావేశం నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది .

# ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు..

**మొదటి పేజీ తరువాయి**

ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలను మరింత మెరుగ్గా అమలు చేయడానికి ఎక్స్పర్ట్ కమిటీ సూచనలను అనుసరించాలని సీఎం సూచించారు. రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రణాళికాబద్ధంగా కొనసాగించేందుకు నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగాలని అధికారులను సీఎం ఆదేశించారు.

సహాయక చర్యల్లో ఏ మాత్రం అలసత్వం లేకుండా బాధితులను రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం పెంచుకుని, సహాయక చర్యలను వేగవంతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరిస్తున్నదని, ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యత ఇస్తూ వెంటనే సహాయ చర్యలు అందుబాటులోకి తేవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

## 'సీఎం రేవంత్ ఎప్పుడూ ఫ్లైట్ మోడ్ లోనే ఉంటాడు'

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఎప్పుడూ ఫ్లైట్ మోడ్ లోనే ఉంటాడంటూ విమర్శించారు కవిత. సోమవారం) మారెడ్డి జిల్లా పర్యటలో భాగంగా బాన్సువాడలో ఆమె మాట్లాడారు. 'బాన్సువాడ బీఆర్ఎస్ గడ్డ. నాయకులు వస్తారు.. పోతారు.. పార్టీ మాత్రం ఉంటుంది. నేను, బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి లాంటి వారం బాన్సువాడకు అండగా ఉంటాం. సీఎం రేవంత్ ది ఎప్పుడూ ఫ్లైట్ మోడే. అందుకే 15 రోజులకొకసారి ఢిల్లీకి వెళ్తారు. ఢిల్లీ చెప్పినట్లు వింటారు. 15 నెలలుగా జనాలు అష్టకష్టాలు పడుతుంటే రేవంత్ మాత్రం ఢిల్లీ చక్కర్లు కొడతారు. క్రిస్టియన్ సోదరులకు, ముస్లిం సోదరులకు పండుగ బహుమతులు ఎత్తేశారు' అంటూ విమర్శించారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు బీఆర్ఎస్ వ్యతిరేకం

'తులం బంగారం అన్నారు.. అదీ లేదు. విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్ మెంట్ లేదు. వీటిన్నంటిపై బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం.. రేవంత్ దృష్టికి తీసుకెళ్లి ఇప్పించాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మైనారిటీలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నిర్ణయం తీసుకున్నా మీ తరుపున కొట్లాడడానికి బీఆర్ఎస్ పార్టీ ముందుంటుంది. మీ పక్షాన నిలబడుతుంది.. మేము ఎప్పటికీ మీ వెంటనే ఉంటాం. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు.. రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా దెబ్బతిన్నది.

తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో ఒక్కటంటే ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నెలకు ఒకటి చొప్పున మత ఘర్షణలు చోటు చేసుకున్నాయి.. కానీ ముఖ్యమంత్రి ఏ ఒక్కరోజు ఈ ఘటనలపై రివ్యూ చేయలేదు. రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ సీఎం. ఈ ముఖ్యమంత్రి ఏం చేయాలన్నా., ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి వెళ్లి పర్మిషన్ తీసుకోవాలే. రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ సీఎం. ఆయన ఇప్పటి వరకు 40 సార్లు ఢిల్లీకి వెళ్ళాడు.

జైనూర్ లో మూడు నెలలు ఇంటర్నెట్ బంద్ పెట్టారు. అక్కడ హిందూ ముస్లింల ఇండ్లను దహనం చేసినా ముఖ్యమంత్రికి వాటిపై సమీక్షించేంత తీరిక లేదు. ముస్లింలకు కేసీఆర్ రంజాన్ తోఫా ఇచ్చారు.. కానీ ఈ ప్రభుత్వం వాటిని బంద్ చేసింది.. మైనార్టీల కోసం పెట్టిన బడ్జెట్ లో 25 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. ముస్లిం యువత, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకువచ్చింది.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోవడం లేదు' అని ధ్వజమెత్తారు కవిత.


## టెన్త్ పేపర్ లీక్ కేసులో 11 మంది అరెస్ట్..

నల్గొండ జిల్లా నకిరేకల్లో పదో తరగతి క్వశ్చన్ పేపర్ లీక్ కేసులో పోలీసులు 11 మందిని అరెస్ట్ చేశారు. ఇప్పటికే ఏ1 చిట్ల ఆకాశ్, ఏ2 బండి శ్రీనివాస్, ఏ3 చిట్ల శివ, ఏ4 గుడుగుంట్ల శంకర్, ఏ5 బ్రహ్మదేవర రవిశంకర్, ఏ6 మైనర్ బాలుడిని నకిరేకల్ పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి ముందు హాజరుపరిచారు పోలీసులు.. జడ్జి ఆదేశాల మేరకు ఆరుగురికి రిమాండ్ విధించి జైలుకు పంపించారు పోలీసులు.

మార్చి 21న నకిరేకల్ గురుకులంలో టెన్త్ ఎగ్జామ్ మొదలైన కాసేపటికే తెలుగు ప్రశ్నాపత్రం లీక్ అయింది. ఎగ్జామ్? పేపర్? సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టగా, నకిరేకల్ ఎంఈవో నాగయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. బార్ కోడ్ ఆధారంగా నకిరేకల్?లోని ఎస్సీ గురుకుల పాఠశాల నుంచి లీకైనట్లు గుర్తించారు. గోడ దూకి వచ్చిన వ్యక్తి పరీక్ష హాల్ కు వెళ్లి ప్రశ్నాపత్రాన్ని సెల్?ఫోన్?లో ఫొటో తీసినట్లు విచారణలో తేల్చారు.

ఎగ్జామ్? సెంటర్? సీఎస్? గోపాల్, డిపార్ట్?మెంటల్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డిని పరీక్ష విధుల నుంచి తప్పించగా, ఇన్విజిలేటర్ సుధారాణిని సస్పెండ్ చేశారు. స్టూడెంట్?ను డిబార్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు ప్రశ్నాపత్రం ఫొటోలను సోషల్ మీడియాలో వైరల్ చేసింది 11 మందిగా తేల్చి అరెస్ట్ చేశారు.

# బెట్టింగ్ యాప్స్ కేసులో సెలబ్రిటీలకు ఊరట?



ఇటు సినీ రంగ ప్రముఖులను, అటు సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లను హడలెత్తిస్తున్న బెట్టింగ్ యాప్స్ కేసులో సోమవారం కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటిదాకా 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. అయితే వాళ్లందరికీ ఊరట కలిగించే అవకాశం ఇప్పుడు కనిపిస్తోంది.

తాజాగా ఈ కేసులో బెట్టింగ్ యాప్స్ ఓనర్లను పోలీసులు టార్గెట్ చేశారు. ఈ క్రమంలో ఇప్పటిదాకా 19 మందిపై కేసులు నమోదు చేశారు. కొత్త సెక్షన్లు చేర్చి మరీ వీళ్లందరినీ కేసుల్లో నిందితులుగా మార్చినట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు మియాపూర్ పోలీసులు కోర్టులో మెమో సైతం దాఖలు చేశారు. అయితే ఈ కేసులో ప్రముఖులను సాక్షులుగా మార్చే యోచనలో పోలీసులు ఉన్నట్లు సమాచారం.

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన ప్రముఖులకు ఇప్పటికే చాలామంది నోటీసులు పంపించారు. కొందరిని విచారించగా.. మరికొందరిని విచారించాల్సి ఉంది. ఈ క్రమంలో యాప్ ప్రమోషన్స్ చేసిన వాళ్ళ స్టేట్మెంట్ రికార్డ్ చేసిన అనంతరం.. ఛార్జ్ షీట్ లో సాక్షులుగా చేర్చే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే పలువురు ప్రముఖులు తమ ప్రమేయం లేకుండా వాటిని ప్రమోట్ చేశామని, పర్యవసనాలకు ఊహించలేదని వివరణలు ఇస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్ లావాదేవీలపైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసినట్లు సమాచారం.

# ఆశా వర్కర్లు చేసిన నేరం అదేనా..?

మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ, తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని అడగడమే ఆశాలు చేసిన నేరమా?" అని ప్రశ్నించారు. వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీస్ స్టేషన్లకు తరలించడం దుర్మార్గమన్నారు.

హరీష్ రావు మాట్లాడుతూ, కేసీఆర్ ఆశా వర్కర్లకు గౌరవం పెంచారని, మూడు సార్లు వారి పారితోషికాలను పెంచారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు వేతనం రూ.1500 మాత్రమే ఉండగా, కేసీఆర్ పాలనలో అది రూ.9750కు పెరిగిందని గుర్తుచేశారు. వారి పనితీరును మెరుగుపరిచేందుకు ఉచిత మొబైల్ ఫోన్లు అందించారని, ఫోన్ బిల్లులు కూడా ప్రభుత్వం చెల్లించిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆశా వర్కర్లపై అణచివేత పాలన కొనసాగిస్తున్నదని, వారి హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపినందుకు అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. "ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా?" అంటూ హరీష్ రావు ప్రశ్నించారు.

15 నెలల పాలన పూర్తయిందని, రెండు పూర్తి స్థాయి బడ్జెట్లు ప్రవేశపెట్టారని, అయినా హామీలు అమలు చేయకపోవడంపై హరీష్ రావు విమర్శలు గుప్పించారు. హామీల అమలుకు ఇంకా ఎంతకాలం పట్టనుందని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. "ఇచ్చిన హామీ నెరవేర్చేదాకా ఆశా వర్కర్ల పోరాటానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది" అని హరీష్ రావు స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నార్థకంగా మహిళల భద్రత : హరీశ్‌రావు

ఆదివారం సాయంత్రం ఎంఎంటీఎస్ రైలులో ఉద్యోగినిపై జరిగిన అత్యాచారయత్నం ఘటన యావత్ తెలంగాణ సమాజాన్ని కలిచివేసింది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిలో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నట్లు? అని ప్రశ్నించారు.

ఆ కీచకుడి నుండి తనను తాను కాపాడుకోవడం కోసం రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ఆడబిడ్డ దీన స్థితికి ఎవరు బాధ్యులు? ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటు. గతేడాదితో పోలిస్తే, ఈ ఏడాదిలో అత్యాచారం కేసులు 29 శాతం పెరుగుదలతో 2945 కేసులు నమోదైనట్లు సాక్షాత్తు డీజీపీ ప్రకటించారు. అంటే సగటున ప్రతి నెలా 250 అత్యాచార కేసులు నమోదవుతున్న దారుణమైన పరిస్థితి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ప్రతీ రోజూ రాష్ట్రంలో మహిళలలు అత్యాచారాలు, హత్య, వేధింపులకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకు చూస్తున్నది. మహిళలకు భద్రత కల్పించడంలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలు పడిపోవడానికి మీ చేతగాని పాలనే కారణం. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని ప్రగల్బాలు పలకడం కాదు, ముందు మహిళల ప్రాణాలకు భద్రత కల్పించండి అని హరీశ్‌రావు సూచించారు

# అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజం


కాంగ్రెస్ పాలనలో పల్లెలన్నీ ధ్వంసమవుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ధ్వజమెత్తారు. పల్లెలను పట్టించుకునే నాథుడు లేడు అని విమర్శించారు కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు.

అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయన్నారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుండి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.

12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. నాడు పచ్చబడ్డ పల్లెలు.. నేడు ఎండుతున్నాయి. తాగునీటికి గోస వచ్చిందన్నారు. వీధి దీపాలు వెలగడం లేదన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు.

నాడు గ్రామాల కోసం పల్లె ప్రగతి.. పట్టణాల కోసం పట్టణ ప్రగతి నిర్వహించామని కేటీఆర్ తెలిపారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

# గ్రూప్-1 పేపర్లు రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో పిటిషన్




తెలంగాణ గ్రూప్-1 ఫలితాలపై అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. పారదర్శకంగా పేపర్లను దిద్దించలేదని.. తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని బాధిత అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. అనుభవం లేని అధ్యాపకులచే పేపర్లను దిద్దించి.. అన్యాయం చేశారని టీజీపీఎస్సీపై మండిపడుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో గ్రూప్-1 పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలని గ్రూప్-1 అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గ్రూప్-1 మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

గ్రూప్-1 పరీక్షలకు సంబంధించి 18 రకాల సబ్జెక్టులుంటే.. 12 రకాల సబ్జెక్ట్ నిపుణులతోనే పేపర్లను దిద్దించారని పేర్కొన్నారు. మూడు భాషల్లో పరీక్షలు జరిగినా తగిన నిపుణులతో పేపర్లను దిద్దించలేదన్నారు. ఒకే మీడియంలో నిపుణులైన వారితో తెలుగు, ఇంగ్లీష్ మీడియం పేపర్లను మూల్యాంకనం చేయించారు. దీంతో తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని పిటిషనర్లు పేర్కొన్నారు.

పిటిషనర్ల వాదనలు విన్న ధర్మాసనం.. టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని టీజీపీఎస్సీని ఆదేశించింది కోర్టు. పిటిషన్‌పై తదుపరి విచారణను కోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది. గ్రూప్-1 జీఆర్ఎల్‌ను టీజీపీఎస్సీ ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయలలో, డాక్యుమెంట్ సెంటర్లలో ధరల పట్టికలు ఏర్పాటు చెయ్యాలి

**-అవినీతికి పాల్పడే అధికారులను సస్పెండ్ చేయాలి**

**-ప్రభుత్వ ఫీజుకు మించి వసూళ్లకు పాల్పడే డాక్యుమెంట్ రైటర్ల లైసెన్సులు రద్దు చేయాలి**




మోత్కూర్ 24మార్చ్( క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికలు ప్రజలకు తెలిసేలా కార్యాలయాలలో, డాక్యుమెంట్ సెంటర్లలో బోర్డులు ఏర్పాటు చేయాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. మోత్కూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధిక వసూళ్లకు పాల్పడుతున్న అధికారులపై, డాక్యుమెంట్ రైటర్లపై విచారణ జరిపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ధరల పట్టికలు లేకపోవడంతో డాక్యుమెంట్ రైటర్లు, కార్యాలయ సిబ్బంది కుమ్మక్కై ప్రభుత్వానికి చెల్లించ వలసిన రుసుం కంటే ఎక్కువగా ప్రజల వద్ద వసూలు చేస్తూ తమ ఇష్టానుసారంగా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అవినీతికి పాల్పడే కార్యాలయ సిబ్బందిపై, వారికి సహకరించే డాక్యుమెంట్ రైటర్ల పై, అవినీతి నిరోధక శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తే కార్యాలయాల్లో అవినీతికి చెక్ పడే అవకాశం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వేలాది రూపాయలు వేతనాలు తీసుకునే ప్రభుత్వ ఉద్యోగులు తమ వృత్తిలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ సామాన్య ప్రజానీకం నుండి లంచాలు తీసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మెతుకు అంజయ్య, ఉన్నారు.

# వీఆర్ఏ వారసుల నిరసన

**-మోత్కూరులో ముందస్తు అరెస్టులు**



మోత్కూర్ 24మార్చ్(క్రాంతిన్యూస్ ): 61 సంవత్సరాల పైబడిన వీఆర్ఏల వారసులకు జీవో 81, 85 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని, డిమాండ్ చేస్తూ, వీఆర్ఏ వారసులు సోమవారం ఇంద్ర పార్క్ వద్ద శాంతియుత ధర్నాకు సిద్ధమయ్యారు. అయితే, మోత్కూరు మండలానికి చెందిన వీఆర్ఏ వారసులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో జక్కుల ఎల్లయ్య, బత్తిని రవి కిషోర్, గొడుగు మచ్చ గిరి, అంబటి ఎల్లేష్ తదితరులు ఉన్నారు. వీఆర్ఏలు వృద్ధాప్యంలోకి చేరుకున్న తర్వాత వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, జీవో 81, 85 అమలు చేయాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై స్థానిక వీఆర్ఏ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

# బైక్ అదుపుతప్పి..

**ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి**

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 24 : ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. గోదావరిఖనికి చెందిన అతికెటి సిద్ధార్థ ఓయూ ఇంజినీరింగ్ కళాశాల మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో ద్వితీయ సంవత్సరం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం కు చెందిన బంటు రాజుకుమార్ ప్రథమ ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. వారిద్దరూ ఓయూలోని హాస్టల్ లో ఉంటున్నారు. ఆదివారం అర్ధరాత్రి బైక్ పై విద్యానగర్ వైపు వెళ్తుండగా.. ఫుట్ పాత్ తాకి బైక్ అదుపు తప్పింది. దీంతో బైక్ పై ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వారిని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తెల్లకార్డు లబ్ధిదారులకు సర్కారు ఉగాది కానుక

## - రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీకి ఏర్పాట్లు
## - అక్రమ రవాణాకు అడ్డుకట్ట



పర్వతగిరి, 24 మార్చి ( క్రాంతిన్యూస్) : రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రభుత్వం పలుమార్లు పేర్కొన్నా ఆచరణలో అమలు కాలేదు. ఎట్టకేలకు బియ్యం పంపిణీకి ముహూర్తం ఖరారైంది. వచ్చే నెల నుంచి తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు ఉగాది రోజున సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది. దీంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది.

అక్రమ రవాణాకు అడ్డుకట్ట

రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు ప్రారంభం నుంచి దొడ్డు బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. కార్డుల్లో పేర్కొన్న ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున అందిస్తున్నారు. వీటిని చాలామంది లబ్ధిదారులు తినడం లేదన్నది బహిరంగ రహస్యమే. బియ్యాన్ని నేరుగా సమీప దుకాణాల్లో ఇతర వ్యాపారులకు రూ. 10 నుంచి 13 వరకు విక్రయిస్తున్నారు. ఈ విషయమై ప్రభుత్వం అక్రమ దందాను నిలువరించాలనే కారణంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లుగా తెలుస్తుంది. ఇకనుంచి ఈ అక్రమ బియ్యం దందాకు తెరపడినట్లేనని పలువురు భావిస్తున్నారు.

ఉగాది నుంచి పంపిణీ

వచ్చే నెల నుంచి అన్ని రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. ఈ నెలాఖరులో ఉగాది పండుగ ఉండడంతో ఆ రోజున అధికారికంగా సన్న బియ్యం పంపిణీ చేసేలా ప్లాన్ చేస్తున్నది. ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నది. దీంతో వినియోగదారుల్లో ఆనందం వ్యక్తమౌతుంది.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణ అనుమతులను రద్దు చేయాలి



**సంగెం, 24 మార్చి (క్రాంతిన్యూస్):** సంగెం మండలంలోని మొండ్రాయి గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణం కోసం ఇచ్చిన అనుమతులను వెంటనే వెనక్కి తీసుకోవాలని గ్రామస్తులు ఎమ్మార్వో రాజు కుమార్ ను కలిసి మెమొరాండం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బంజారా బిడ్డల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం కోసం ఇటీవల ఎమ్మార్వోను కోరగా మాకు మొండ్రాయి గ్రామంలో 20 గుంటల భూమిని కేటాయిస్తున్నట్లు ప్రతిపాదనలు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పంపినట్లు కొన్ని వార్త పత్రికల్లో, వాట్సప్ గ్రూపుల్లో చూడడం జరిగింది. బంజారా జనాభా అధికంగా ఉన్నందున వారి ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మందిరం నిర్మాణాన్ని మేము స్వాగతిస్తున్నామని, కాని మా మొండ్రాయి గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్నది కొంత మాత్రమే, ప్రభుత్వ భూమి ఎక్కువగా లేక పోవడం వలన గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, వేరే గ్రామానికి గతంలో వెళ్లినాయి మహిళా సంఘాలకు, కుల సంఘాలకు,యువతకు లైబ్రరీ, ఆటలడుకోవడానికి ప్రభుత్వ స్థలం లేక మెమే ఇబ్బందులు పడుతుంటే వేరే గ్రామాల వారికి 20 గుంటల భూమి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రెవిన్యూ పరిధిలో ఒక్క గుంట భూమిని కూడా వేరే గ్రామానికి కేటాయించినా గ్రామస్తులు అందరం ఒక్కటిగా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెండ్లి పురుషోత్తం రెడ్డి, పోషాల ప్రవీణ్ గౌడ్, కుమార్, వేల్పుల భద్రయ్య, కడుదురి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన సీఐ,ఎస్ఐ ...

**-ఏఎస్ఐ సహకారంతో చలివేంద్రం ప్రారంభించిన చేయూత ఫౌండేషన్ ...**

**-వేసవికాలంలో చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలి ...**




క్రాంతి దినపత్రిక // నూగురు వెంకటాపురం ( మార్చ్ 9 ) : ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల కేంద్రం లో చేయూత ఫౌండేషన్ కార్యాలయం నందు మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి లో ప్రజలు ఇబ్బంది పడకుండా చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకటాపురం పోలీస్ ASI అక్బర్ భాష సహకారం తో ఏర్పాటు చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ , ఎస్సై కొప్పుల తిరుపతిరావు చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ బండారు కుమార్ మాట్లాడుతూ వేసవి కాలం లో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని చలివేంద్రం ఏర్పాటు చేయటం గొప్ప విషయం ప్రజలు మంచినీటి చలివేంద్రా న్ని వినియోగించుకోవాలని సూచించారు. చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన ASI అక్బర్ బాషా కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ , పంజా శశి కుమార్, బాలసాని ఆశ్వపతి, అన్వర్ సలీం, ఖలీల్, పల్నాటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం దరువు అంజన్న పేద విద్యార్థులకు సైకిల్ల పంపిణి




కుత్బుల్లాపూర్ 24 మార్చి (క్రాంతిన్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సామాజిక సేవే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ కుత్బుల్లాపూర్ మండల్ గాజులరామారంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ స్వార్థపూరితమైన నేటి సమాజంలో ఇటువంటి ఫౌండేషన్ ఒకటి ఏర్పాటు చేసి సామాజిక సేవ చేస్తున్న ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు, చదువుకోవాలన్న కోరిక ఉన్న వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు వదిలేస్తున్నారని, గత తెరాస ప్రభుత్వం సైతం సర్కారు బడులను ప్రోత్సాహం చేయకుండా కార్పొరేట్ విద్య సంస్థలను ప్రోత్సహించడం శోచనీయమన్నారు, ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తుందని అన్నారు,ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి సేవలు భవిష్యత్తులో ఇంకా చేస్తామని అన్నారు, చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యను కష్టమైన ఇష్టంగా చదవాలని అన్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ వారు మా యొక్క విద్యార్థుల ప్రతిభను గుర్తించడం సంతోషం అన్నారు, అమెరికా లో ఉంటున్న గుడిపాటి హరిప్రసాద్, ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు, విద్యలో ముందంజలో రాణిస్తున్నరాధికా, శ్రీజ, ఐశ్వర్యలకు, సైకిళ్ళు పంపిణి చేసారు, ఈ కార్యక్రమం లో ఉపాధ్యయులు రమాదేవి,రాజశేఖర్ ట్రస్ట్ సభ్యులు ఆశలత, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా SRR పౌండేషన్ చైర్మెన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి




రాయపర్తి, 24 మార్చి (క్రాంతిన్యూస్): మండలం కొండూరు గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన అంగడి పోషయ్యఇటీవల అనారోగ్యం తో మరణించారు. తిర్మలాయపల్లి గ్రామం తెట్టే కుంట తండా గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన భార్య భర్త లు బానోత్ బెస్య-బాద్రి ఇటీవల అనారోగ్యం తో మరణించారు.మండలం తిర్మలాయపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన తిరుపతి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించారు.ఈ నిరుపేద బాధిత కుటుంబాలకు రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం SRR పౌండేషన్ చైర్మెన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి SRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసి అండగా నిలిచారు.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ా== ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, గారే నర్సయ్య, స్థానిక నాయకులు తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశాబోయిన ఉపేందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్, పార్టీ ముఖ్య నాయకులు ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, చందు సతీష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.


# పర్యావరణ పై విజ్ఞప్తి

**కోలా రవీందర్ ముదిరాజ్**

కుత్బుల్లాపూర్ 24 మార్చి ( క్రాంతిన్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పర్యావరణాన్ని కాపాడుట విషయంలో జిహెచ్ఎంసి అధికారులు నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు ఇస్తార్లు నిర్మూలించాలని తయారీ పరిశ్రమలపై హోల్సేల్ దారులపై కఠిన చర్య తీసుకోవాలని ఫంక్షన్ హాల్స్ హొటల్స్ ఆసుపత్రులపై నిగా ఉండాలని వారాంతపు సంతలలో మైక్ ద్వారా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. మరి జలమండలి ఎండి ని కలిసి గ్రేటర్ పరిధిలో ఉన్నటువంటి చెరువుల్లో ప్లాస్టిక్ తో నిండి, గిన్నె లా మారి గ్రౌండ్ వాటర్ భూమిలోకి పోకుండా అయిందని కావున ఉన్నటువంటి చెరువుల్లో మట్టిని తొలగించి గ్రౌండ్ వాటర్ పెరిగే విధంగా రెవెన్యూ %డ% జలమండలి ఇరిగేషన్ శాఖతో సమన్వయం పరుచుకొని అట్టి మట్టిని తొలగించినట్లు అయితే మనము గ్రౌండ్ వాటర్ పెంచొచ్చు బావి తరాలకు ఒక సంవత్సరం వర్షం పడ కున్నా మనం బతక గలమని నీటిని ఎద్దడిని ఎదుర్కొన గలమని తెలియ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పర్యావరణ సామాజిక కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్, రాములు, అనిల్, తదితరులు పాల్గొన్నారు




# మద్యం మత్తులో చెరువులోకి దూసుకెళ్లిన బైక్



కుత్బుల్లాపూర్, మార్చి 24: మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై చెరువుగట్టుపై అతివేగంగా వెళ్తున్న క్రమంలో ప్రమాదవశత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెరువులో పడగా.. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం..మెదక్ జిల్లా కంతి ప్రాంతానికి చెందిన నాందేవ్(44)భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి గత కొంత కాలం కిందట నగరంలోని కొంపల్లి ఉమామహేశ్వరనగర్ కాలనీలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ ఉంటున్నాడు.

ఇటీవల తన మేనల్లుడు బాలాజీ(42) చూసేందుకు రావడంతో తనతో కలిసి ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంపై దగ్గరలో ఉన్న వైన్స్‌షాపు వద్ద మద్యం సేవించడానికి వెళ్లారు. అయితే తిరిగి కొంపల్లి ఫాక్స్ సాగర్ చెరువు కట్టపై వస్తుండగా.. చీకటిగా ఉండటంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెరువులో పడింది. సోమవారం ఉదయం పేట్‌బషీరాబాద్ పోలీసులకు 100 ద్వారా వచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా.. చెరువులో రెండు శవాలు తేలుతూ కనిపించాయి. స్థానికుల సహకారంతో పోలీసులు శవాలను బయటకు తీసి గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీశైలంలో ఉగాది బ్రహ్మోత్సవాలు..

## -భక్తులతో కిటకిటలాడుతున్న మల్లన్న క్షేత్రం..



శ్రీశైలం : ప్రముఖ క్షేత్రమైన శ్రీశైలానికి భక్తులు పోటెత్తుతున్నారు. సోమవారం, ఉగాది బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండడంతో భక్తుల తాకిడి అనూహ్యంగా పెరిగింది. దాంతో శ్రీగిరులన్నీ శివనామస్మరణతో మారుమోగుతున్నాయి. భక్తులతో ఆలయ క్యూలైన్లు, పరిసరాలన్నీ సందడిగా మారాయి. ఈ నెల 27 నుంచి 37 వరకు భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఉగాది మహోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఐదురోజుల పాటు ఆలయంలో స్పర్శ దర్శనాలను నిలిపివేయనున్నారు. కేవలం భక్తులకు అలంకార దర్శనాలను మాత్రమే కల్పించారు. ఉత్సవాలకు ముందుగానే భక్తులు శ్రీశైల క్షేత్రానికి తరలివస్తున్నారు.

ప్రతి సంవత్సరం ఉగాది ఉత్సవాలకు కన్నడ భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. కర్నాటక నుంచి కర్నూలు, నంద్యాల జిల్లాల మీదుగా నల్లమల అటవీ ప్రాంతం నుంచి కాలి నడకన శ్రీశైలం చేరుకుంటారు. ఎర్రటి ఎండలను సైతం లెక్క చేయకుండా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పాదయాత్ర చేస్తుంటారు. భక్తుల కోసం దేవస్థానం అన్ని ఏర్పాటు చేసింది. కైలాసద్వారం భీముని కొలను మార్గంలో భక్తులకు మంచినీళ్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా.. సోమవారం సందర్భంగా ఆలయానికి భక్తులు తరలివచ్చారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ప్రత్యేక దర్శనానికి 3గంటలు, ఉచిత దర్శనానికి 6గంటల సమయం పట్టింది. మరో వైపు శ్రీశైలంలో మొబైల్ సిగ్నల్స్ లేక భక్తులు ఇబ్బందిపడ్డారు. భక్తులకు ఎలాంటి కలుగకుండా అర్ధరాత్రి ఆలయం మూసే వరకు ఈవో శ్రీనివాసరావు, పీఆర్వో శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# శీతల గిడ్డంగిలో భారీ అగ్నిప్రమాదం..

## -40 వేల మిర్చి బస్తాలు దగ్ధం

జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జగయ్యపేట మండలం తొర్రగుంటపాలెంలోని మిర్చి కోల్డ్ స్టోరేజీ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి. క్రమంగా అవి గిడ్డంగి మొత్తానికి వ్యాపించడంతో భారీగా అగ్నికీలలు ఎగసిపడుతున్నాయి. దీంతో మిర్చి నిల్వలు దగ్ధమవుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. గోడౌన్‌లో సుమారు రూ.12 కోట్ల విలువైన మిర్చి నిల్వలు ఉన్నట్లు సమాచారం.

కాగా, గోదామ్‌లో మొత్తం 40 వేల మిర్చి బస్తాలు ఉన్నాయని సమాచారం. అన్నీ కాలిబూడిదయ్యాయి. పొగ, మిర్చి ఘాటుతో పరిసర గ్రామాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తుమ్ములు, దగ్గుతో గ్రామస్తులు అవస్తలు పడుతున్నారు.



# విద్యార్థులకు ముఖ్య గమనిక..

## అదనంగా మరో బ్రేక్ .. చంద్రబాబు ఆదేశాలు



తెలుగు రాష్ట్రాలలో ఎండ వేడిమి దంచికొడుతోంది. మండే ఎండలతో మధ్యాహ్నం వేళ బయటకు రావాలంటేనే జనం భయపడిపోతున్నారు. గత రెండు మూడురోజులుగా వర్షాలు పడుతూ పరిస్థితిలో కాస్త మార్పు వచ్చినప్పటికీ.. మరో రెండు, మూడు రోజుల తర్వాత ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతాయని వాతావరణశాఖ అధికారులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వేసవి సీజన్ వచ్చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. వేసవి ప్రణాళికపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విపత్తుల నిర్వహణ, వైద్యారోగ్య శాఖ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా వేసవిలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదని సీఎం అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై రోజూ మొబైల్ అలర్ట్స్ ద్వారా ప్రజలకు చేరవేయాలని సూచించారు. వడదెబ్బ మరణాలు తగ్గించేలా జాగ్రత్తలు తీసుకోవాలని.. మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. పాఠశాలలు ఏప్రిల్ నెలాఖరు వరకూ కొనసాగనున్న నేపథ్యంలో.. స్కూళ్లల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఒంటి పూట బడులు జరుగుతున్నాయి. ఆ తర్వాత వేసవి సెలవులు. ఈ నేపథ్యంలోనే పాఠశాలలు పూర్తయ్యే వరకూ విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురి కాకుండా ఉండేందుకు వాటల్ బెల్ విధానం అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు.

మరోవైపు గతేడాది కూడా ఏపీ స్కూళ్లల్లో వాటర్ బెల్ విధానం అమలు చేశారు. రోజులో మూడు సార్లు బెల్స్ మోగిస్తూ దీనిని అమలు చేశారు. ఉదయం 8.45 గంటలకు ఒకసారి.. 10.50 గంటలకి రెండోసారి.. 11.50 గంటలకు మూడోసారి బెల్ మోగించి.. ఐదు నిమిషాల చొప్పున విద్యార్థులు మంచి నీళ్లు తాగేందుకు బ్రేక్ ఇస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో ఈసారి కూడా వాటర్ బెల్ విధానం అమలు చేయాలని ఏపీ సీఎం ఆదేశించారు. అయితే వాటర్ బెల్ విధానాన్ని తొలిసారిగా కేరళ రాష్ట్రం అమలు చేసింది. 2019లో కేరళలో కొన్ని పాఠశాలల్లో ఈ విధానాన్ని ప్రారంభించారు. కేరళలో మంచి స్పందన రావటంతో ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయి. దీని ద్వారా ఎండాకాలంలో విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురి కాకుండా ఉంటారని అధికారులు చెప్తున్నారు.



# ఆంధ్రప్రదేశ్ రైతులకు తీపికబురు

## మొత్తం రూ.లక్షా 10వేలు సాయం

## మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటన

పులివెందులలో అరటి రైతులున్నారని మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు ఇప్పుడు గుర్తొచ్చిందా? అని ప్రశ్నించారు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు. గత ఐదేళ్లూ గిట్టుబాటు ధర లేక అరటిరైతు నష్టపోయినా పట్టించుకున్న పాపానపోలేదన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగళ్లతో పంటనష్టపోయిన ప్రతి రైతునీ ఆదుకుంటామని చెప్పారు. ఈ మేరకు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనను విడుదల చేశారు.. వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

'అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటుంది. అరటి, మొక్కజొన్న, బొప్పాయి, వరి పంటలకు కొన్నిచోట్ల అకాల వర్షాలతో పంట నష్టం జరిగింది. గత అయిదేళ్లలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఒక్క ఏడాది కూడా ఆదుకోలేదు. నాటి వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులు అకాల వర్షాలతో నష్టపోయి రోడ్డున పడ్డా పరిహారం అందించకుండా జగన్ రెడ్డి విలాసాల కోసం వేలకోట్లు వృధా చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పరిహారం అందించి రైతులకు అండగా నిలబడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అకాల వర్షాలతో జరిగిన పంట నష్టం వివరాలను సేకరిస్తున్నారు' అన్నారు.



'అరటి రైతులకు హెక్టారుకు రూ.35,000 మేర ఇన్ పుట్ సబ్సిడీ అందజేయడంతోపాటు మొక్కలు తిరిగి వేసుకునేందుకు అదనంగా హెక్టారుకు రూ.75 వేలు అందజేయడం జరుగుతుంది. మొత్తం రూ.1, 10, 000 వరకు సాయం అందుతుంది. ఇన్సూరెన్స్ ఉంటే వారికి అదనంగా చెల్లింపులు ఉంటాయి. అనంతపురం, సత్యసాయి, కడప, ప్రకాశం జిల్లాల్లో ఇప్పటికే అధికారులు పర్యటించి వివరాలు సేకరిస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా త్వరలో ఎన్యూమరేషన్ ప్రక్రియ మొదలవుతుంది. రైతులు ఎవరూ అధైర్యపడవద్దు, ఆందోళన చెందవద్దు. ప్రభుత్వం ప్రతి ఒక్క రైతుకూ అండగా నిలబడుతుంది' అన్నారు.

'పులివెందులలో అరటి రైతులు ఉన్నారని జగన్ రెడ్డికి ఇప్పుడు గుర్తొచ్చారా? గిట్టుబాటు ధర లేక గత ఐదేళ్లలో అరటి రైతులు నష్టపోయినా జగన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదు. అరటి రైతులకు గిట్టుబాటు ధర లభించక పండించిన పంటను పులివెందులలో పశువుల దాణా కోసం ఉపయోగించిన ఘటనలు నువ్వు మరిచిపోయినా రైతులు మరిచిపోలేదు. జగన్ హయాంలో అరటి రైతులను ఆదుకోవడానికి ఒక్క రూపాయి కూడా సాయం చేయలేదు. ప్రభుత్వ కార్యాలయాలకు రూ.3 వేల కోట్లతో వైసీపీ రంగులు వేయడంపై చూపించిన శ్రద్ధలో ఒక వంతు కూడా నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో చూపలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హెక్టారుకు ఇన్ పుట్ సబ్సిడీని రూ.25 వేల నుంచి రూ.35 వేలకు అందించిన విషయం జగన్ రెడ్డికి కనిపించలేదా?' అని ప్రశ్నించారు.

# టీటీడీ ఉద్యోగులకు తీపికబురు..

## -టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు

## -పోటు ఉద్యోగుల సమస్యలపై కమిటీ

## -కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యపై కమిటీ

టీటీడీ పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2025- 26 ఆర్థిక సంవత్సరానికి రూ.5,258.68 కోట్ల బడ్జెట్‌ను టీటీడీ పాలకమండలి ఆమోదించింది. ?పోటు కార్మికులకు మరింత మెరుగైన వైద్య సహాయంతో పాటు జీతం పెంపుపై పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించారు. పోటు ఉద్యోగులకు వచ్చే రూ.43 వేల జీతంలో జీఎస్టీ పేరుతో రూ.4,800 కోత విధిస్తున్నారని.. మొత్తం జీతం వచ్చేలా చర్యలు తీసుకోవాలని.. పోటు కార్మికులు కోతల్లేకుండా జీతాలు అందించాలని పాలకమండలి సమావేశంలో నిర్ణయించారు. టీటీడీ కాలేజీల్లో 25 ఏళ్లుగా పనిచేస్త

తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ పాలకమండలి సమావేశంలో పోటు కార్మికులకు జీతాలు పెంపు, టీటీడీ విద్యా సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటుపై పోటు కార్మికులు, కాంట్రాక్ట్ లెక్చరర్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. టీటీడీ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తంచేశారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్2లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు నిర్ణయం తీసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. తిరుమలలోని టీటీడీ ఛైర్మన్ కార్యాలయంలో పలువురు పోటు కార్మికులు, టీటీడీ కాలేజీల్లో పనిచేస్తున్న లెక్చరర్లు ఛైర్మన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగానికి అంకురార్పణ

శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మార్చి 25న జరుగనున్న పుష్పయాగానికి సోమవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 గంటలకు పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం చేపట్టారు. మార్చి 25న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకులు, అధికార అనధికారులు, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం.

## ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరణ

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం బోర్డు సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయని తెలిపారు టీటీడీ ఛైర్మన్. ఏప్రిల్ 5వ తేదీన అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 9న హనుమంత వాహనం, ఏప్రిల్ 10న గరుడవాహనం, ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్త్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఏప్రిల్ 12న రథోత్సవం, ఏప్రిల్ 14న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# వృద్ధులు, దివ్యాంగులకు

## తిరుమల శ్రీవారి దర్శనంపై.. టీటీడీ కొత్త ఆలోచన.!

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనం కోసం నిత్యం వేలాదిమంది భక్తులు తిరుమలకు తరలి వస్తుంటారు. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా దూరప్రాంతాల నుంచి కూడా శ్రీవారి దర్శనం కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తిరుమల చేరుకుంటూ ఉంటారు. ఇక టీటీడీ సైతం శ్రీవారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటూ ఉంటుంది. శ్రీవారిని దర్శించుకునేందుకు చంటిబిడ్డలతో వచ్చే వారికి సుపథం పేరిట ప్రత్యేక దర్శనం కల్పిస్తోంది. అలాగే శ్రీవారి దర్శనం కోసం వచ్చే వృద్ధులు, దివ్యాంగుల కోసం కూడా ప్రత్యేక దర్శనం సౌకర్యం కల్పిస్తోంది టీటీడీ. ప్రతి నెలా వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారికి ఉచితంగా శ్రీవారి దర్శనం కల్పిస్తోంది. ఇందుకోసం ప్రతి నెలా వయోవృద్ధులు, దివ్యాంగుల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు.

అయితే ఇప్పుడు వయోవృద్ధులు, దివ్యాంగుల దర్శనానికి ఆఫ్‌లైన్‌లోనూ అవకాశం కల్పించాలని టీటీడీ ఆలోచిస్తున్నట్లు సమాచారం. సోమవారం టీటీడీ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సమావేశం వివరాలను వెల్లడించారు. వృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతులకు ఆఫ్‌లైన్‌లో శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని నిర్ణయించినట్లు టీటీడీ ఛైర్మన్ తెలిపారు. అలాగే భక్తుల విజ్ఞప్తి మేరకు ఉదయం 5.30 గంటలకు శ్రీవారి బ్రేక్ దర్శనం సమయం మార్చే అంశాన్ని పరిశీలించనున్నట్లు వెల్లడించారు.

మరోవైపు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో రూ.5,258.68 కోట్లతో టీటీడీ 2025-26 బడ్జెట్ ఆమోదించారు. అలాగే పోటు కార్మికులకు మరింత మెరుగైన వైద్య సహాయం, జీతం పెంపుపై పరిశీలించి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. రెండు తెలుగు రాష్ట్లాల్లోని పలు ఆలయాల పునర్నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించారు. కొడంగల్, కరీంనగర్, ఉపమాక, అనకాపల్లె, కర్నూలు, ధర్మవరం, తలకోన, తిరుపతి గంగమ్మ ఆలయాల పునః నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించేందుకు టీటీడీ ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది.



అలాగే తిరుమలలోని వీఐపీ, నాన్ వీఐపీ అతిథి గృహాలలో కొన్నింటిని తొలగించి పునః నిర్మాణం చేపట్టాలని, మరికొన్నింటిని ఆధునీకరించాలని నిర్ణయించారు. తిరుపతిలోని అలిపిరి వద్ద సైన్స్ సిటీ, మ్యూజియం ఏర్పాటుకు కేటాయించిన 20 ఎకరాల భూమి రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నూతన ఆగమ సలహామండలి మండలి ఏర్పాటుకు ఆమోదం తెలపటంతో పాటుగా తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులకు రూ.కోటి మంజూరు చేయాలని టీటీడీ పాలకమండలి భేటీలో నిర్ణయించారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ వేడుక

## -కేసిఆర్ ప్రభుత్వం లో ముస్లిం లకు పెద్ద పీట మాజీ మంత్రి ఎర్రబెల్లి

## -ఇఫ్తార్ విందు సమైక్యతకు నిదర్శనం

## -ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి, 24 మార్చి (క్రాంతిన్యూస్): మత సామరక్ష్యానికి ప్రతీక రంజాన్ వేడుక అని కేసిఆర్ ప్రభుత్వం లో ముస్లిం లకు పెద్ద పీట వేయడం జరిగిందని మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు సోమవారం మండల కేంద్రం లోని మస్జీద్ ఏ నూర్ లో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో చైర్మెన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై రోజా ఉన్న ముస్లిం సోదరులకు పండ్లను స్వీట్ తినిపించి ఒక్క పొద్దు ను విడిపించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ గత కేసిఆర్ ప్రభుత్వం లో ప్రతి రంజాన్ పండుగకు పేద,ధనిక తేడాలేకుండా ప్రతి ఒక్కరు పండుగను సంబరంగా జరుపుకోవాలని పండుగకు ముందుగా అధికారులతో పండుగా సామాగ్రితో పాటు కొత్త దుస్తులను అందజేయడమే కాకుండా అధికారికంగా ఇఫ్తార్ విందులను ఇచ్చేవారన్నారు. గత 40 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో ప్రతి రంజాన్ పండుగకు రాయపర్తి ఇఫ్తార్ విందులకు హాజరవు తుండడం నాఅదృష్టం అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో మైనార్టీ వర్గానికి ప్రతి ఒక్కరికి షాది ముబారక్ అందించి అండగా ఉన్నదన్నారు. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఏ పండగలను కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు అని ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు అండగా నిలవాలని కోరారు.

**ఇఫ్తార్ విందు సమైక్యతకు నిదర్శనం –**

ఇఫ్తార్ విందు సమైక్యతకు నిదర్శనం అని SRR ఫౌండేషన్ చైర్మెన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు బోజనాలను ఏర్పాటు చేసి వడ్డించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం మొత్తం కఠోరమైన ఉపవాస దీక్షలు నిర్వహిస్తారని ఈ దీక్షలా అనంతరం సాయంత్రం దీక్ష విరమించడం జరుగుతుందని దీక్ష విరమించడమే ఇఫ్తార్ అని ఈ ఇఫ్తార్ హిందూ ముస్లిం అనే తేడా లేకుండా ఎవ్వరైనా ఇవ్వడం జరుగుతుందని ఇదే మత సామరస్యానికి నిదర్శన మన్నారు. కఠోరమైన ఉపవాస దీక్షల విరమణకు మా ఫౌండేషన్ ఆద్వర్యం లో మేము పాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, SRR ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతాకుల రంగా రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి సర్పంచులు గారె నర్సయ్య, కందికట్ల స్వామి, మాజీ ఎంపిటిసి ఐతే రాంచందర్, బందెల బాలరాజు, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ముద్రబోయిన సుధాకర్, చందు రాము యాదవ్, ఎల్లస్వామి, ముస్లిం మత పెద్దలు ఎండి నయీమ్, ఎండి అప్సర్ పాషా, ఎండి హుస్సేన్, ఎండి అక్బర్, ఎండి రఫీఖ్, ఎండి అస్గర్, ఎండి ఉస్మాన్, ఎండి గౌస్ ఖాన్, ఎండి మన్నన్, ఎండి షన్ను, ఎండి ఫెరోజ్ ఖాన్, ఎండి అంజాద్ ఖాన్, ఎండి,రజాక్, ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.





# ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన

## SRR పౌండేషన్ చైర్మెన్ పరుపాటిశ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి, 24 మార్చి (క్రాంతిన్యూస్): మండలంలో ని మైలారం తన స్వగ్రామంలోఎల్లమ్మ తల్లి పండుగ వేడుకలను నిర్వహించుకొని చుండగా వారి ఆహ్వానం మేరకు SRR ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికల లక్ష్యం శ్రేష్ఠ భారత్ నిర్మాణం

## బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి

## బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్.



రాయపర్తి, 24 మార్చి (క్రాంతిన్యూస్): భారత్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే జమిలి ఎన్నికల నిర్వహణతోనే సాధ్యం అవుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి పూసల శ్రీమాన్ అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో రాయపర్తి మండలం పార్టీ ఆఫీస్ లో జరిగిన సెమినార్ లో వారు మాట్లాడుతూ ప్రజాధనంతో పాటు ప్రభుత్వాల కార్యానిర్వహణ సమయం వృధా అవుతుందని అన్నారు. గత కాంగ్రెస్ పాలనలో దేశం ఆస్తిత్వం పాలుకావడానికి ప్రధానకారణం పార్లమెంట్ ఎన్నికలతో అసెంబ్లీ ఎన్నికల్లో ఆస్థిరత తీసుకరావడంతో దేశం ప్రతి రెండూనెలాలకొకసారి ఎన్నికల వాతావరణం లోకి అకారణంగా నెట్టివేయడం జరుగుతుందని దీనివల్ల దేశాభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ప్రజాస్వామ్యం పటిష్టంగా క్షేత్రస్థాయినుండి బలపడాలంటే జమిలి ఎన్నికలే శరణ్యమని అన్నారు. ఈ సెమినార్ లో బిజెపి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగందుల శ్రవణ్. బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్. బీజేవైఎం వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్. సీనియర్ నాయకులు బ్రహ్మం. బీజేవైఎం. రాయపర్తి మండలం అధ్యక్షుడు మంచాల సుమన్. బిజెపి మండలం నాయకులు. నిమ్మల అనిల్. మందపురి రాజు. రాజశేఖర్. సురేష్. చిర్ర నాగరాజు. భాస్కర్. రాకేష్. రసాల రాకేష్. రమేష్. గారే అశోక్. బీజేవైఎం మండలం కార్యదర్శి జక్కుల సందీప్ తదితరులు పాల్గొన్నారు

# కోలన్ పల్లి గ్రామస్థుల ఏండ్ల నాటి కళ సాకారం

## -ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి చొరవతో బస్సు సౌకర్యం

## -ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు



రాయపర్తి, 24 మార్చి (క్రాంతిన్యూస్): మండలం లోని కోలన్ పల్లి గ్రామం నుండి హన్మకొండ వరకు ప్రత్యేక బస్సు సర్వీస్ ను అందించాలని గ్రామస్తులు గత కొంత కాలంగా విన్నవించు కుంటున్నారు. ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి చొరవతో సోమవారం నుండి ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించారు. బస్సు సౌకర్యం కల్పించండం స్థానికులు ఏండ్ల తరబడి ఉన్న కల సాకారం అయ్యిందని సంతోషం వ్యక్తం చేశారు. బస్సు సౌకర్యం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.తమ గ్రామాల నుండి బస్సు సౌకర్యం అందించినందున పణ్య నాయక్ తండా, కృష్ణపురం, వాంగ్డోత్ తండా, కాట్రపల్లి, బురహాన్ పల్లి, జయరామ్ తండా, కులాన్పల్లి ఆరెగూడెం కేశవపురం మీదుగా హన్మకొండ పట్టణం వరకు గ్రామస్తులందరూ స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి కి, తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్కి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా, బ్లాక్ అద్యక్షులు హమ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు, ఈదులకంటి రవీందర్ మాట్లాడుతూ గ్రామస్తుల చిరకాల స్వప్నాన్ని ఎంతోకాలంగా గ్రామస్తులు, రైతన్నలు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూసి,వారి అవసరాలు రీత్యా బస్సు సౌకర్యాన్ని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అందించడం పట్ల గ్రామస్తులు సహకారంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని, తెలిపారు. గ్రామస్తులు తమ అత్య అవసరాల కోసం, ప్రవేట్ వాహనాలు, ఉపయోగిస్తూ అనేక ఇబ్బందులు పడేవారని, గత పాలకులకు ఎన్ని వినతి పత్రాలు అంధిచిన ఫలితం సూన్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే,ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికీ ఊతమిచ్చిందని, మహిళ సాధికారకు మొదటి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి వంటి పథకాలతో ఉచిత బస్సు సౌకర్యాన్ని, అందించడమే కాకుండా, రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి, బస్సు సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ ప్రత్యేక బస్సు మండలంలోని పలు గ్రామల గుండా హన్మకొండ చేరుతుంది అని, విద్యార్థులు, దిన సరి కూలీలు ప్రజలు అందరు ఈ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులు, మండల నాయకులు రాజేశ్వర్, గిరిగాని రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు గుజే సుధాకర్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు చిలుముల్ల రాజు, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు చిలుముల్ల రాజా శేఖర్ గ్రామ ముఖ్య నాయకులు ముక్కెర సంతోష్, గర్వందుల భాస్కర్, గౌని యాకయ్య, గాజుల నరేందర్, పొగాకు యాకన్న, కోసన సోమిరెడ్డి, గోలి వెంకట్ రెడ్డి, పోస్ట్ సోమిరెడ్డి, కాసు కుమారు, మద్దెల కొమురయ్య, చేదలు బిక్షపతి, తూల యాదగిరి, తూల బిక్షపతి, తుళ్ళ రాజు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఇస్తే తప్ప...? మత రాజకీయాలు మానుకోవాలి !

## కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు



పర్వతగిరి, 24 మార్చి (క్రాంతిన్యూస్) : విద్యా వ్యవస్థను పెంచాలి గుళ్ళు కడితే బిచ్చగాళ్ళు అవుతారు బడులు కడితే విద్యావంతులు అవుతారని గతంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడిన సందర్భాన్ని వక్రీకరిస్తూ రాజకీయ రంగు పులిమి బిజెపి నాయకులు ఎన్నో ఆరోపణలు చేశారని ప్రస్తుతం ఇఫ్తార్ విందు ఇచ్చిన కూడా అలాగే మత రాజకీయాలు చేస్తున్నారని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు అన్నారు. ఇకనైనా బిజెపి పార్టీ హిందుత్వాన్ని అడ్డుపెట్టుకొని మత రాజకీయాలు కుల రాజకీయాలు కుళ్ళు రాజకీయాలు మానుకోవాలని అనిల్ రావు హితవు పలికారు. ప్రజల్లో విశ్వాసముంటే నాయకుడిగా గెలిపిస్తారు మతాన్ని కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయాల్సిన అవసరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు లేదని ఒక ఉన్నతమైన స్థాయిలో ఐపీఎస్ అధికారిగా ఎంతోమందికి కులాలను మతాలను చూడకుండా న్యాయం చేసిన వ్యక్తి అని అన్నారు. గిరిజన కులస్తులు తీజ్ పండుగలు చేసుకుంటే పాల్గొన్నారని ముదిరాజులు పెద్దమ్మ గంగమ్మ పండుగలకు గౌడ కులస్తులకు కాటమయ్యలు క్రిస్మస్ పండుగ వస్తే ప్రతి ఒక్క చర్చికి రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు వ్యక్తిగతంగా ఆర్థికంగా శుభాకాంక్షలు ఇఫ్తార్ విందులను ఇస్తూ కుల మతాలకు అతీతంగా ఆదర్శంగా ఉండే వ్యక్తిని అగౌరవంగా మాట్లాడడం కించపరచడం సరికాదని అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఒక ఇఫ్తార్ విందు నైన ఏర్పాటుచేసిన సంఘటనలు ఉన్నాయని ప్రశ్నించారు. భారతదేశం మతాలకు సాంప్రదాయాలకు సంస్కృతికి పుట్టిన ఇల్లు లాంటిదని భిన్నత్వంలో ఏకత్వంగా సాంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాల్సిన మనం ఇంకా మతాలను కులాలను రెచ్చగొడుతూ కుటిల రాజకీయాలకు పాల్పడుతూ మతాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించొద్దని అన్నారు. ఇక ఓటర్ల విషయానికొస్తే మతాలను కులాలను రెచ్చగొట్టే పార్టీలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజానీకం పట్టం కట్టారని అది గుర్తుతెరిగి మాట్లాడాలని ఓట్ల కోసం ఓటు బ్యాంకు కోసం మతాల మధ్య చిచ్చు పెట్టాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి కానీ స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు గాని లేదని అన్నారు. ఇక స్థానిక ఎలక్షన్ల విషయానికొస్తే ఓటర్లు చైతన్యవంతులని హిందూ ముస్లిం క్రిస్టియన్ అంతా ఒక్కటే అని నిరూపిస్తారని బిజెపి దాని షాడో పార్టీ బీఆర్ఎస్ ఎన్ని నాటకాలు ఆడినా ఎన్ని కుళ్ళు కుతంత్రాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నగార మోగించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చురుగ్గా సాగుతున్న ఈజిఎస్ పనులు - ఫీల్డ్ అసిస్టెంట్ జంగా లింగమూర్తి



పర్వతగిరి, 24 మార్చి (క్రాంతిన్యూస్): మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా స్థానిక మండలాభివృద్ధి అధికారి మాలోత్ శంకర్ నాయక్ ఆదేశానుసారం పర్వతగిరి గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు సూచన మేరకు ఫామ్ పౌండ్ పనులను రైతు జంగా ధనలక్ష్మి వ్యవసాయ క్షేత్రంలో సోమవారం దాదాపు 60 మంది ఈజిఎస్ కూలీలు ఫామ్ పౌండ్ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ జంగా లింగమూర్తి మాట్లాడుతూ వర్షాధారపు నీటిని అరికట్టడానికి భూగర్భ జలాలను పెంచుకోవడానికి ఫామ్ పౌండ్ చాలా ఉపయోగపడుతుందని, 12ఐ12 సైజులో ఫామ్ పౌండ్ వర్షం నీరు వచ్చే ప్రాంతంలో, బోరు బావి దగ్గర తీయించుకోవడం ద్వారా బోర్ బావులకు ఊట పెరిగి నీటికి ఇబ్బంది లేకుండా చూసుకోవచ్చని తెలిపాడు.

## ఎండాకాలంలో ఇది అమృతం లాంటిది..

హెల్త్ న్యూస్ ,24 మార్చి(క్రాంతిన్యూస్): మార్చిలోనే ఎండలు తారెత్తిస్తున్నాయి.. మే నెల



రాకముందే.. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతుండటంతో జనం అల్లాడుతున్నారు.. తీవ్రమైన ఉక్కపోత.. వేడితో బయటకు వచ్చేందుకు జంకుతున్నారు.. వేసవి కాలంలో నిరంతరం పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో అప్రమత్తంగా ఉండాలని.. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.. ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యంగా – హైడ్రేటెడ్ గా ఉండటం చాలా ముఖ్యం.. వేసవి కాలంలో కీరదోసకాయ రసం మీ ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో నీటి కంటెంట్ తోపాటు ఎన్నో పోషకాలు దాగున్నాయి.. వేడి వాతావరణంలో మనం రోజూ దోసకాయ రసం ఎందుకు తాగాలి..? డైటీషియన్లు ఏం చెబుతున్నారు ఈ వివరాలను తెలుసుకోండి..

మెరుగైన హైడ్రేషన్: దోసకాయలో 90% కంటే ఎక్కువ నీరు ఉంటుంది.. ఈ రసం సూర్యుని వేడి నుండి తప్పించుకోవడానికి గొప్ప మార్గంగా మారుతుంది. హైడ్రేషన్ అనేది వేసవిలో ఒక సాధారణ సమస్య.. ఇది అలసట – తలతిరుగుటకు కారణమవుతుంది. దోసకాయ రసం తాగడం వల్ల శరీరంలో కోల్పోయిన ద్రవాలు తిరిగి భర్తీఅవుతాయి.. ఇవి రోజంతా మిమ్మల్ని తాజాగా ఉంచడంతోపాటు శక్తినిస్తాయి.

శరీరంపై శీతలీకరణ ప్రభావం: దోసకాయ సహజ శీతలీకరణ లక్షణాలను కలిగి ఉంటుంది.. ఇవి శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడతాయి.. వేసవి వేడిలో ఇది ఒక వరంలాంటిది. వడదెబ్బను నివారించడంలో చాలా సహాయపడుతుంది. ముఖ్యంగా ఏప్రిల్, మే, జూన్, జూలై నెలల్లో దీన్ని తాగడం అలవాటు చేసుకోవడం మంచిది.

పోషకాలు సమృద్ధిగా ఉంటాయి: దోసకాయ రసంలో హైడ్రేషన్ తో పాటు, విటమిన్ కె, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు కూడా ఉన్నాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడం నుండి రోగనిరోధక శక్తిని పెంచడం వరకు మొత్తం ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఇది కుకుర్బిటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లతో కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇది వేసవి కాలుష్యం, UV కిరణాల వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడానికి సహాయపడుతుంది.. మీ చర్మం, కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది.

మెరుగైన జీర్ణక్రియ – బరువు నియంత్రణ: కొన్నిసార్లు, వేయించిన స్నాక్స్ లేదా ఫ్రైలు, పలు ఆహారాలు జీర్ణక్రియను భారంగా చేస్తాయి. దోసకాయ రసంలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది.. కడుపు ఉబ్బరాన్ని నివారిస్తుంది. దీని డీటాక్సిఫైయింగ్ లక్షణాలు శరీరం నుండి విషాన్ని తొలగిస్తాయి. దీన్ని తిన్న తర్వాత, మీ కడుపు చాలా సేపు నిండుగా ఉంటుంది.. దీంతో మీరు అతిగా తినడం నుంచి తప్పించుకుంటారు. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి దోసకాయ రసం ఒక సరైన ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు.

## థైరాయిడ్‌తో బాధపడేవారు ఈ ఉప్పు తిన్నారో.. బండి షెడ్డుకే! జర భద్రం.

హెల్త్ న్యూస్ ,24 మార్చి(క్రాంతిన్యూస్): మహిళల్లో అత్యంత సాధారణ ఆరోగ్య సమస్యలలో థైరాయిడ్ ఒకటి. ముఖ్యంగా ఇటీవలి కాలంలో ఈ సమస్య రోజురోజుకూ పెరుగుతోంది. మన దేశంలో దాదాపు 40-50 మిలియన్ల మంది థైరాయిడ్ వ్యాధితో బాధపడుతున్నారు. గుండె సమస్యల



మాదిరిగానే థైరాయిడ్ కూడా సర్వసాధారణంగా మారుతోంది. జీవనశైలి, ఆహారం, కాలుష్యం మొదలైన వాటి వల్ల థైరాయిడ్ సమస్యలు వస్తాయి. కాబట్టి, దీనిని అదుపులో ఉంచుకోవడం అత్యవసరం. సాధారణంగా థైరాయిడ్ సమస్యలు ఉన్నవారికి ఆహారం చాలా ముఖ్యం. కొన్ని ఆహారాలు తప్పనిసరిగా తినాలి. మరికొన్నింటిని నివారించాలి. కానీ కొన్నిసార్లు థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు ఆహారం విషయంలో గందరగోళానికి గురవుతారు. ఉప్పు తినాలా? వద్దా? థైరాయిడ్ సమస్యను ఎలా నియంత్రించాలి? అనే సందేహాలు ప్రతి ఒక్కరికీ వస్తాయి. నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ చూద్దాం..

థైరాయిడ్ అంటే ఏమిటో తెలుసా?

థైరాయిడ్ గ్రంథి మెడ ముందు భాగంలో సీతాకోకచిలుక ఆకారంలో ఉండే గ్రంథి. ఇది జీవక్రియ వేగాన్ని నియంత్రించే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. దీనిని మాస్టర్ మెటబాలిక్ గ్రంథి అని కూడా అంటారు. శరీర జీవక్రియ రేటును ఇది నియంత్రిస్తుంది. ఇది టి4 (థైరాక్సిన్), టి 3 (ట్రైయోడోథైరోనిన్) అనే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. అవి మన శరీరంలోని కణాలను శక్తిని ఉపయోగించుకునేలా నిర్దేశిస్తాయి. అయితే థైరాయిడ్ రుగ్మతలు హార్మోన్ ఉత్పత్తికి అంతరాయం కలిగించినప్పుడు జీవక్రియ నెమ్మదిస్తుంది. ఇది హార్మోన్ల అసమతుల్యతకు కారణమవుతుంది. ఇది హైపోథైరాయిడిజం, హైపర్ థైరాయిడిజానికి కారణమవుతుంది.

థైరాయిడ్ రోగులు ఎలాంటి ఉప్పు తినాలి?

వైద్యుల అభిప్రాయం ప్రకారం.. థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పనిచేయడానికి ఉప్పు తీసుకోవడం చాలా ముఖ్యం. థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పనిచేయడానికి అయోడిన్ చాలా అవసరం. కాబట్టి థైరాయిడ్ రోగులు ఎల్లప్పుడూ అయోడైజ్డ్ ఉప్పును తీసుకోవాలి (అయోడిన్ నిష్పత్తిలో కలిపిన ఉప్పును అయోడైజ్డ్ ఉప్పు అంటారు). ఈ ఉప్పు సాధారణంగా శుద్ధి చేసిన ఉప్పు రూపంలో లభిస్తుంది. దానికి అయోడిన్ కలుపుతారు. అయోడైజ్డ్ ఉప్పు థైరాయిడ్ గ్రంథి సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఇది హైపోథైరాయిడిజం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయోడిన్ లోపం వల్ల గాయిటర్ వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి అయోడిన్ అవసరాన్ని తీర్చడానికి అయోడైజ్డ్ ఉప్పు అవసరం.


## ఇవి తింటే చెడు కొలెస్ట్రాల్ ఈజీగా తగ్గుతుందట! మీ ఆహారంలో వీటిని చేర్చుకోండి!

హెల్త్ న్యూస్ ,24 మార్చి(క్రాంతిన్యూస్):మనం తీసుకునే ఆహారాల వల్లే శరీరంలో మంచి, చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంటాయి. మంచి కొవ్వు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందుతాయని.. చెడు కొలెస్ట్రాల్ వల్ల అర్థరైటిస్, గుండె జబ్బుల ముప్పు పెరగుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆరోగ్యంగా ఉండాలంటే దీనిని తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. ఇందుకోసం ఈ ఆహార పదార్థాలను రోజూవారీ ఆహారంలో చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఓట్స్, చిరుధాన్యాలు, నట్స్, బార్లీని ఆహారంలో చేర్చుకొంటే చెడు కొలెస్ట్రాల్ సమస్య దరి చేరదని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉండే బెటా గ్లూకాన్ శరీరంలో పేరుకొన్న చెడు కొలెస్ట్రాల్‌ను పోగొడుతుందని వెల్లడిస్తున్నారు. ఉదయం అల్పాహారంగా ఓట్స్‌తో చేసే పదార్థాలను పండ్ల ముక్కలతో కలిపి తీసుకొంటే మంచిదని సూచిస్తున్నారు. అలాగే ప్రొటీన్లు, పీచు పుష్కలంగా ఉండే బీన్స్, బఠాణీలు, రాజ్మాతో చేసే వంటకాలు రక్తపోటును అదుపులో ఉంచుతాయని వివరిస్తున్నారు. హృద్రోగానికి కారణమయ్యే కొలెస్ట్రాల్‌గా మారే చెడు కొవ్వును తగ్గిస్తాయని అంటున్నారు. ఇంకా పీచు, ఖనిజలవణాలు పుష్కలంగా ఉండే గింజ ధాన్యాలు, శనగలు, బాదం, వేరుశనగ, అక్రోట్లు రోజూ ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడాలని తెలిపారు. వీటితో శరీరానికి మంచి కొలెస్ట్రాల్ అందుతుందని పేర్కొన్నారు.

వెల్లుల్లి : ఇందులో ఉండే అల్లిసిన్ అనే రసాయనం చెడు కొలెస్ట్రాల్‌ను పెరగకుండా నియంత్రిస్తుందని అంటున్నారు. ఇంకా శరీరంలో అనవసరంగా పేరుకుపోయే కొవ్వును ఇది కరిస్తుందని.. ఫలితంగా హృద్రోగాలకూ దూరంగా ఉండొచ్చని చెబుతున్నారు. రోజూ పరగడుపున రెండు వెల్లుల్లి రెబ్బలను నమిలి మింగితే ఎన్నో ప్రయోజనాలు అందుతాయని వెల్లడిస్తున్నారు.


పండ్లు : యాపిల్, ద్రాక్ష, స్ట్రాబెర్రీలతోపాటు అవకాడో, నారింజ, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో మెండుగా ఉండే పెక్టిన్.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని తెలిపారు. ఇంకా సోయా పాలను అల్పాహారంతో కలిపి తీసుకొంటే ఈ సమస్యకు దూరంగా ఉండొచ్చని వెల్లడిస్తున్నారు. బ్లూబెర్రీస్, అరటి, స్ట్రాబెర్రీస్‌లోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని కొవ్వును పెరగకుండా సమన్వయం చేస్తాయని వివరిస్తున్నారు. ఇందులో పీచుతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమెటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయని.. ఇవి రక్తసరఫరాను మెరుగ్గా ఉంచుతాయని చెబుతున్నారు.





ఫలితంగా కొలెస్ట్రాల్ పేరుకోకుండా కాపాడి హృద్రోగాలు, బ్రెయిన్ స్ట్రోక్స్ రాకుండా పరిరక్షిస్తాయని వెల్లడిస్తున్నారు.

చేపలు : చేపల్లో పుష్కలంగా ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ రక్తంలో గడ్డలు ఏర్పడకుండా చేయడమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గిస్తాయని తెలిపారు. అందుకే వారానికి కనీసం రెండు లేదా మూడుసార్లు చేపలు తినాలని సూచిస్తున్నారు. ఇంకా కనోలా నూనె, అవిసెగింజలు, వాల్‌నట్స్ వంటివీ చెడు కొలెస్ట్రాల్‌ను దరిచేరనివ్వని అంటున్నారు. దీంతో పాటు వంటల్లో వెజిటబుల్ ఆయిల్స్ వినియోగం మంచిదని వివరిస్తున్నారు.



# క్రీడలు





## వార్షిక కాంట్రాక్టులు ప్రకటించిన బీసీసీఐ...




స్పోర్ట్స్ న్యూస్ ,24 మార్చి(క్రాంతిన్యూస్): భారత క్రికెట్ నియంత్రణ మండలి మహిళా క్రికెటర్లకు సంబంధించి వార్షిక కాంట్రాక్టుల జాబితా విడుదల చేసింది. 2024-25 ఏడాదికి గానూ గ్రేడ్-ఎ, బి, సిలలో చోటు దక్కించుకున్న ప్లేయర్ల పేర్లను సోమవారం వెల్లడించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన , ఆల్‌రౌండర్ దీప్తి శర్మ గ్రేడ్-'ఎ'లో తమ స్థానాన్ని నిలబెట్టుకున్నారు.

మరోవైపు.. రేణుకా ఠాకూర్ , జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, షఫాలీ వర్మ గ్రేడ్-'బి'లో స్థానం పదిలం చేసుకున్నారు. అయితే, బౌలర్ రాజేశ్వర్ గైక్వాడ్‌కు మాత్రం ఈసారి ఈ జాబితాలో చోటు దక్కలేదు.

వాళ్లపై వేటు.. వీరికి తొలిసారి చోటు

ఇక గ్రేడ్-'సి'లో ఉన్న హర్లీన్ డియోల్, మేఘనా సింగ్, దేవికా వైద్య, సబ్బినేని మేఘన, అంజలి శర్వాణిలపై బీసీసీఐ ఈసారి వేటు వేసింది. వర్ధమాన స్టార్లు శ్రేయాంక పాటిల్, టైటస్ సాధు, అరుంధతి రెడ్డి, అమన్‌జ్యోత్ కౌర్, ఉమా ఛెత్రిలకు తొలిసారిగా, గ్రేడ్-'సి'లో చోటు ఇచ్చింది.

ఈ మేరకు.. "టీమిండియా సీనియర్ వుమెన్ జట్టుకు సంబంధించి బీసీసీఐ వార్షిక కాంట్రాక్టులు ప్రకటించింది. 2024-2025 సీజన్ (అక్టోబరు 1, 2024-సెప్టెంబరు 30, 2025)గానూ వివరాలు వెల్లడించడమైనది" అని బీసీసీఐ సోమవారం నాటి ప్రకటనలో పేర్కొంది.

సమీప భవిష్యత్తులో ప్రకటించం

అయితే, పురుషుల సీనియర్ జట్టుకు సంబంధించి సమీప భవిష్యత్తులో వార్షిక కాంట్రాక్టుల జాబితా ప్రకటించబోమని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా గురువారం స్పోర్ట్స్ స్టార్‌కు వెల్లడించిన విషయం తెలిసిందే.

ఇదిలా ఉంటే.. మహిళా క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టులకు సంబంధించి మూడు గ్రేడ్‌ల ప్లేయర్ల జీతాలు వేరుగా ఉంటాయి. అయితే, ఆ మొత్తం ఎంత అన్నది మాత్రం బీసీసీఐ ఈసారి వెల్లడించలేదు.

ఆఖరిసారిగా బీసీసీఐ అధికారికంగా ప్రకటించిన వివరాల ప్రకారం.. గ్రేడ్-'ఎ'లో ఉన్న ప్లేయర్లకు రూ. 50 లక్షలు, గ్రేడ్-'బి'లో ఉన్న క్రికెటర్లకు రూ. 30 లక్షలు, గ్రేడ్-'సి'లో ఉన్న ప్లేయర్లకు రూ. 10 లక్షల చొప్పున వార్షిక వేతనం చెల్లిస్తారు.

అయితే, పురుష క్రికెటర్లతో పోలిస్తే మహిళా క్రికెటర్లకు చెల్లించే మొత్తం అసలు ఏమాత్రం లెక్కకాదు. పురుష క్రికెటర్లలో ఏం గ్రేడ్‌లో ఉన్న వారికి రూ. 7 కోట్లు, ఏ గ్రేడ్‌లో ఉన్నవారికి రూ. 5 కోట్లు, బి గ్రేడ్‌లో ఉన్న వారికి రూ. 3 కోట్లు, సి గ్రేడ్‌లో ఉన్నవారికి రూ. కోటి చొప్పున బీసీసీఐ చెల్లిస్తోంది.

బీసీసీఐ వార్షిక కాంట్రాక్టులు(2024-25)

గ్రేడ్-ఎ: హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ

గ్రేడ్-బి : రేణుకా సింగ్ ఠాకూర్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, షఫాలీ వర్మ

గ్రేడ్-సి : యస్తికా భాటియా, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్, టైటస్ సాధు, అరుంధతి రెడ్డి, అమన్‌జోత్ కౌర్, ఉమా ఛెత్రి, స్నేహ్ రాణా, పూజా వస్త్రాకర్.

## సూపర్ పియాస్ట్రి

స్పోర్ట్స్ న్యూస్ ,24 మార్చి(క్రాంతిన్యూస్):గత ఏడాది ఫార్ములావన్ సీజన్ ఆరంభంలో రెడ్‌బుల్ జట్టు అదరగొట్టగా... ఈసారి మెక్‌లారెన్ జట్టు మెరిపిస్తోంది. ఈ సీజన్‌లోని తొలి రేసు ఆస్ట్రేలియా గ్రాండ్‌ప్రిలో మెక్‌లారెన్ డ్రైవర్ లాండో నోరిస్ విజేతగా నిలువగా... రెండో రేసు చైనా గ్రాండ్‌ప్రిలో మెక్‌లారెన్‌కే చెందిన రెండో డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రి టైటిల్ సొంతం చేసుకున్నాడు. ఆదివారం జరిగిన ప్రధాన రేసును 'పోల్ పొజిషన్'తో ఆరంభించిన 23 ఏళ్ల పియాస్ట్రి రేసు ముగిసే వరకు తన ఆధిక్యాన్ని నిలబెట్టుకున్నాడు.



నిర్ణీత 56 ల్యాప్‌ల రేసును ఆస్ట్రేలియా జాతీయుడైన పియాస్ట్రి అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1 గంట 30 నిమిషాల 55.026 సెకన్లలో ముగించి చాంపియన్‌గా అవతరించాడు. 2023లో మెక్‌లారెన్ జట్టు తరఫునే ఫార్ములావన్‌లో అరంగేట్రం చేసిన పియాస్ట్రి వరుసగా మూడో ఏడాది అదే జట్టుతో ఉన్నాడు. గత ఏడాది హంగేరి గ్రాండ్‌ప్రి, అజర్‌బైజాన్ గ్రాండ్‌ప్రిలలో అగ్రస్థానాన్ని దక్కించుకున్న పియాస్ట్రి తాజా గెలుపుతో తన కెరీర్‌లో మూడో విజయాన్ని అందుకున్నాడు

మెక్‌లారెన్‌కే చెందిన లాండో నోరిస్ రెండో స్థానంలో నిలిచాడు. నోరిస్ 1 గంట 31 నిమిషాల 04.774 సెకన్లలో గమ్యానికి చేరాడు. ఫార్ములావన్ రేసులో ఓవరాల్‌గా 1%-%2 స్థానాలు మెక్‌లారెన్ డ్రైవర్లే సొంతం చేసుకోవడం ఇది 50వ సారి కావడం విశేషం. మెర్సిడెస్ డ్రైవర్ జార్జి రసెల్ మూడో స్థానంలో నిలువగా... ప్రస్తుత ప్రపంచ చాంపియన్, రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు.

ఆ ముగ్గురిపై వేటు

ఫెరారీ జట్టు డ్రైవర్లు చార్లెస్ లెక్‌లెర్క్, లూయిస్ హామిల్టన్ వరుసగా ఐదు, ఆరు స్థానాల్లో నిలువగా... పియరీ గ్యాస్లీ (ఆల్పైన్) 11వ స్థానంలో నిలిచారు. అయితే సాంకేతిక కారణాలరీత్యా రేసు ముగిశాక ఈ ముగ్గురిపై అనర్హత వేటు వేశారు. లెక్‌లెర్క్ 10 పాయింట్లను, హామిల్టన్ 8 పాయింట్లను చేజార్చుకున్నారు. 11వ స్థానంలో నిలిచినందుకు గ్యాస్లీకి ఎలాంటి పాయింట్లు లభించలేదు. ఫార్ములావన్ నిబంధనల ప్రకారం రేసు ముగిసిన తర్వాత డ్రైవర్ల కారు కనిష్ట బరువు 800 కేజీలు ఉండాలి.

అయితే లెక్‌లెర్క్, హామిల్టన్, గ్యాస్లీల కార్ల బరువు 799 కేజీలు చూపించింది. దాంతో ఈ ముగ్గురిపై రేసు నిర్వాహకులు వేటు వేసి వారి ఫలితాలను రద్దు చేశారు. సీజన్‌లోని తదుపరి రేసు జపాన్ గ్రాండ్‌ప్రి ఏప్రిల్ 6న సుజుకా సర్క్యూట్‌లో జరుగుతుంది. సీజన్‌లోని తొలి రెండు రేసులు ముగిశాక డ్రైవర్స్ చాంపియన్‌షిప్‌లో లాండో నోరిస్ 44 పాయింట్లతో తొలి స్థానంలో ఉండగా... 36 పాయింట్లతో వెర్‌స్టాపెన్ రెండో స్థానంలో, 35 పాయింట్లతో జార్జి రసెల్ మూడో స్థానంలో నిలిచారు. కన్‌స్ట్రక్టర్స్ చాంపియన్‌షిప్‌లో మెక్‌లారెన్ 78 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది.

## విఘ్నేశ్ పుతూర్‌ను 'సన్మానించిన' నీతా అంబానీ.. పాదాలకు నమస్కరించిన స్పిన్నర్




స్పోర్ట్స్ న్యూస్ ,24 మార్చి(క్రాంతిన్యూస్):ముంబై ఇండియన్స్ యువ సంచలనం విఘ్నేశ్ పుతూర్ పై ఆ జట్టు యజమాని నీతా అంబానీ ప్రశంసలు కురిపించారు. అరంగేట్ర మ్యాచ్‌లోనే అద్భుతంగా ఆడావని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇదే తరహాలో అద్భుతంగా ఆడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 'బెస్ట్ బౌలర్' బ్యాడ్జ్‌ను నీతా అంబానీ విఘ్నేశ్‌కు అందించారు.

కాగా ఐపీఎల్-2025 మార్చి 22న ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో చిరకాల ప్రత్యర్థులు చెన్నై సూపర్ కింగ్స్-ముంబై ఇండియన్స్ మధ్య ఆదివారం మ్యాచ్ జరిగింది. చెన్నైలోని చెపాక్ స్టేడియం ఇందుకు వేదిక కాగా.. టాస్ గెలిచిన రుతురాజ్ సేన తొలుత బౌలింగ్ చేసింది.

నామమాత్రపు స్కోరు

ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ముంబై జట్టు స్టార్ బ్యాటర్లు విఫలం కావడంతో నామమాత్రపు స్కోరుకే పరిమితమైంది. ఓపెనర్లలో రోహిత్ శర్మ డకౌట్ కాగా.. రియాన్ రెకెల్టన్ 13 పరుగులకే పెవిలియన్ చేరాడు. వన్‌డౌన్‌లో వచ్చిన విల్ జాక్స్ 11 రన్స్ మాత్రమే చేయగా.. తాత్కాలిక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 29, తిలక్ వర్మ 31, దీపక్ చహర్ 28(నాటౌట్) చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు.

ఈ క్రమంలో నిర్ణీత 20 ఓవర్లలో ముంబై ఇండియన్స్ తొమ్మిది వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. ఇక లక్ష్య ఛేదనకు దిగిన చెన్నై టార్గెట్‌ను సులువుగానే పూర్తి చేస్తుందని అంతా భావించారు. ఓపెనర్ రచిన్ రవీంద్ర (65 నాటౌట్), కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (26 బంతుల్లో 53) అద్భుత అర్ధ శతకాలు సాధించారు. అయితే, మ్యాచ్‌ను ఆఖరి వరకు తీసుకువెళ్లింది మాత్రం ముంబై అరంగేట్ర బౌలర్ విఘ్నేశ్ పుతూర్ అని చెప్పవచ్చు.

స్పిన్ మాయాజాలంతో

రుతురాజ్‌తో పాటు శివం దూబే(9), దీపక్ హుడా(3) వికెట్లను విఘ్నేశ్ తన ఖాతాలో వేసుకున్నాడు. తన స్పిన్ మాయాజాలంతో సీఎస్‌కే మూడు కీలక వికెట్లను కూల్చి సత్తా చాటాడు. అయితే, ఈ మ్యాచ్‌లో మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే చెన్నై లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో ముంబై ఇండియన్స్‌కు పరాజయం తప్పలేదు. తాజా ఎడిషన్ ఆరంభ సీజన్‌లో చెన్నై చేతిలో నాలుగు వికెట్ల తేడాతో ముంబై ఓటమిని చవిచూసింది.

విఘ్నేశ్ ఎక్కడ?

అయితే, విఘ్నేశ్ ప్రదర్శన మాత్రం జట్టు యాజమాన్యానికి సంతృప్తినిచ్చింది. ఈ క్రమంలో మ్యాచ్ అనంతరం డ్రెసింగ్ రూమ్‌కి వెళ్లిన ముంబై జట్టు యజమాని నీతా అంబానీ విఘ్నేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "ఈరోజు మొదటి అవార్డును మన యువ స్పిన్నర్.. ముంబై ఇండియన్స్‌కు తొలిసారిగా ఆడిన విఘ్నేశ్‌కు ఇస్తున్నా. విఘ్నేశ్ ఎక్కడ?" అంటూ అక్కడున్న ఆటగాళ్లను అడిగారు.

ఇంతలో గుంపులో నుంచి పరిగెత్తుకు వచ్చిన విఘ్నేశ్‌కు నీతా అంబానీ స్వయంగా బ్యాడ్జ్ తొడిగారు. అద్భుతంగా ఆడావు అంటూ అతడికి కితాబు ఇచ్చారు. ఈ పరిణామంతో ఆనందంతో ఉబ్బితబ్బిబ్బుపోయిన విఘ్నేశ్ నీతా అంబానీ పాదాలకు నమస్కరించి కృతజ్ఞతలు తెలియజేశాడు.

థాంక్యూ సూర్య భాయ్

"నాకు మ్యాచ్ ఆడే అవకాశం ఇచ్చిన ముంబై ఫ్రాంఛైజీకి ధన్యవాదాలు. అసలు ఇలా నేను స్టార్లతో కలిసి ఆడతానని అస్సలు ఊహించలేదు. చాలా చాలా సంతోషంగా ఉంది. ఈరోజు మేము గెలవలేకపోవడం మాత్రం కాస్త బాధగా ఉంది.

మా జట్టు మొత్తానికి థాంక్స్ చెప్పాలి. ముఖ్యంగా సూర్య భాయ్ నాకు పూర్తి మద్దతుగా నిలిచాడు. అందుకే నేను ఏమాత్రం ఒత్తిడికి లోనుకాలేదు. నాకు అండగా ఉన్నందుకు థాంక్యూ భయ్యా" అని విఘ్నేశ్ పుతూర్ సహచర ఆటగాళ్లకు ధన్యవాదాలు తెలిపాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ముంబై ఇండియన్స్‌షేర్ చేయగా వైరల్‌గా మారింది.

కాగా కేరళకు చెందిన విఘ్నేశ్ స్పిన్ బౌలర్. 24 ఏళ్ల ఈ స్పిన్నర్ ఇంత వరకు డొమెస్టిక్ క్రికెట్‌లోనూ అరంగేట్రం చేయలేదు. అయితే, అతడిలోని ప్రతిభను గుర్తించిన ముంబై ఫ్రాంఛైజీ మెగా వేలంలో రూ. 30 లక్షలకు కొనుగోలు చేసింది.

# మన నుంచి ఆస్కార్‌ను చాలాసార్లు లాగేసుకున్నారు : దీపికా పదుకొణె



మన దేశంలో ఎంతోమంది టాలెంటెడ్ నటీనటులు ఉన్నారని నటి దీపికా పదుకొణె అన్నారు. తాజాగా దీపికా తన ఇన్‌స్టాలో ఓ వీడియోను పంచుకున్నారు. అందులో ఆస్కార్ గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకుంటూ ఈ మాట అన్నారు

'చాలాసార్లు మనకు రావాల్సిన ఆస్కార్లను లాగేసుకున్నారు. భారతదేశ సినీ చరిత్రలో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. కానీ ఆ సినిమాలకు, ఆ కథలకు, నటీనటుల ప్రతిభకు గుర్తింపు రాలేదు. 'ఆర్‌ఆర్‌ఆర్'లోని పాటకు ఆస్కార్ ప్రకటించినప్పుడు నేను ప్రేక్షకుల్లో కూర్చొని ఉన్నాను. ఆ సమయంలో ఎంతో భావోద్వేగానికి గురయ్యాను. నిజానికి ఆ సినిమాతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నేను ఆ సినిమాలో భాగం కూడా కాదు. కేవలం ఒక భారతీయురాలిగా ఆ క్షణంలో వ్యక్తిగతంగా ఎంతో ఆనందం వేసింది. ఆ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేను. 'ది బ్రూటలిస్ట్' చిత్రానికి గాను ఈ ఏడాది అడ్రియన్ బ్రాడీ ఉత్తమ నటుడిగా ఆస్కార్ గెలిచినందుకు నేను సంతోషించాను" అని చెప్పారు.

ఉగాది ముందు.. వినోదాల విందు.. థియేటర్/ఓటీటీ చిత్రాలివే!

ఇక 2023లో జరిగిన ఆస్కార్ ప్రదానోత్సవంలో దీపిక 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని నాటునాటుని ఆడియన్స్‌కు పరిచయం చేసిన సంగతి తెలిసిందే. 'దు యూ నో నాటు?' తెలియకపోతే ఇప్పుడు తెలుసుకుంటారు. 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రం నుంచి 'నాటు నాటు' ఇదే..' అంటూ దీపిక ఈ పాటను పరిచయం చేయడంతో వేదిక మొత్తం చప్పట్లతో మారుమోగింది.

## వాటిపై దృష్టిపెడితే సరిగ్గా నటించలేను:అదా శర్మ



ది కేరళ స్టోరీ'తో దర్శక-నిర్మాతలు సుదీప్తోసేన్, విపుల్ అమృత్‌లాల్ షా విజయాన్ని అందుకున్నారు. వీరిద్దరూ కలిసి తెరకెక్కించిన చిత్రం 'బస్తర్: ది నక్సల్ స్టోరీ'. అదా శర్మ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ చిత్రం అనుకున్నస్థాయిలో ప్రేక్షకాదరణను సొంతం చేసుకోలేదు. తాజాగా ఈ సినిమా ఫెయిల్యూర్ గురించి అదా శర్మ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు.

"ఒక సినిమా ఆదరణ సొంతం చేసుకోలేదంటే దానికి ఎన్నో కారణాలు ఉంటాయి. మంచి సినిమాను అందిస్తున్నామా, లేదా అని చూస్తాను. నాకు వచ్చిన పాత్రకు వంద శాతం న్యాయం చేస్తున్నానా, లేదా అనేది ఆలోచిస్తాను. బాక్సాఫీస్ నంబర్లపై దృష్టిపెడితే సరిగ్గా నటించలేను. మేం 'ది కేరళ స్టోరీ' సినిమా తెరకెక్కించేటప్పుడు అది అంత పెద్ద విజయం సాధిస్తుందని అనుకోలేదు. లేడీ ఓరియంటెడ్ మూవీ అయినప్పటికీ రూ.378 కోట్లు వసూళ్లు చేసి రికార్డు సృష్టించింది. ఆ సినిమాలో నటించేటప్పుడు కూడా నేను బాక్సాఫీస్ నంబర్ల గురించి ఆలోచించలేదు. నా పాత్ర ఎలా చేస్తున్నాను అనేది చూశాను" అని చెప్పారు.

బస్తర్ ప్రాంతంలోని సామాన్యులపై మావోయిస్టులు సాగించిన అమానుషాలు.. మందుపాతర పేల్చి 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్లను పొట్టనపెట్టుకున్న వైనం తదితర అంశాలతో 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' గా తీర్చిదిద్దారు. మావోయిస్టులను అణచివేయడానికి నియమితురాలైన ఐపీఎస్ అధికారి నీరజా మాధవన్‌గా అదాశర్మ కనిపించారు. ప్రస్తుతం ఈ చిత్రం జీ5 వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

## దేవర ప్రమోషన్స్ టైం.. జపాన్‌లో తారక్, కొరటాల శివ బిజీబిజీ



జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం దేవర .పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ మూవీ రెండు పార్టులుగా రాబోతుండగా.. గతేడాది దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న గ్రాండ్‌గా విడుదలై బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టింది. ఇక తారక్ జపాన్‌లో కూడా తన మేనియా చూపించేందుకు దేవర పార్టు 1తో అక్కడ సందడి చేయబోతున్నాడు.

దేవర పార్టు 1 మార్చి 28న జపాన్‌లో విడుదల కానుండగా.. అక్కడి మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో తారక్ అండ్ కొరటాల శివ టీం ఇప్పటికే జపాన్‌లో ల్యాండ్ అయింది. ప్రమోషన్స్‌లో భాగంగా తారక్, కొరటాల శివ ఇంటర్వ్యూలతో బిజీ అయిపోయారు. అక్కడి మీడియాతో తారక్, కొరటాల ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా నేపథ్యంలో సాగే ఈ సినిమాలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటించగా.. ప్రకాశ్ రాజ్, షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. ఇది జాన్వీకపూర్‌కు డెబ్యూ ప్రాజెక్ట్.

దేవరకు పాపులర్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు. ఈ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కించారు.

## ఇంతకంటే గొప్ప విషయం ఏముంటుంది.. సల్మాన్‌తో వర్క్‌పై రష్మిక కామెంట్స్




సల్మాన్‌ఖాన్‌తో పనిచేయడం కంటే పెద్ద విషయం మరొకటి ఉండదని రష్మిక అన్నారు. ఈ అగ్ర హీరోతో కలిసి 'సికందర్' అంటూ సందడి చేయడానికి సిద్ధమయ్యారు రష్మిక. మార్చి 30న ఈ సినిమా విడుదల కానుంది. ఈసందర్భంగా చిత్రబృందం ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించింది. అందులో సల్మాన్, దర్శకుడు మురుగదాస్‌తో కలిసి వర్క్ చేయడంపై రష్మిక మాట్లాడింది.

"ఈ సినిమాను చూడడం కోసం ఆడియన్స్‌తో పాటు నేను కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. మీరంతా దీన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నా. సల్మాన్‌తో కలిసి స్క్రీన్ పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఇంతకంటే పెద్ద విషయం ఏముంటుంది. 8 ఏళ్ల క్రితం ఇండస్ట్రీకి వచ్చాను. మురుగదాస్ సినిమాల్లో నటించాలని ఎప్పటినుంచో కోరుకున్నాను. ఆయన రచనల్లో, సినిమాల్లో ప్రత్యేకత ఉంటుంది. ఎన్నో భావోద్వేగాలు ఉంటాయి. సికందర్‌లో అవకాశం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఈ సినిమా కోసం నిర్మాతలు నన్ను సంప్రదించినప్పుడు ఆశ్చర్యపోయా. ఇందులో కాజల్ అగర్వాల్‌తో కలిసి నటించడం ఆనందాన్నిచ్చింది. భవిష్యత్తులోనూ ఆమెతో కలిసి నటించడానికి సిద్ధంగా ఉన్నాను" అని చెప్పారు.

## బాలయ్య అభిమానులకి గుడ్ న్యూస్.. వారం ముందుగానే..

నందమూరి బాలకృష్ణకి ఏ రేంజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన నటించిన సినిమాలు ప్రేక్షకులకి మాంచి కిక్ ఇస్తుంటాయి. అయితే బాలయ్య నటించిన చిత్రాలలో ఆదిత్య 369 చిత్రం చాలా స్పెషల్ అనే చెప్పాలి. ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రం 1991లో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. అయితే ఈ మూవీకి సీక్వెల్ ఉంటుందని, బాలయ్య గతంలో పలు సందర్భాలలో చెప్పుకొచ్చారు. అది కూడా 999 మ్యాక్స్ పేరుతో రానుందని అన్నారు. ఈ మూవీ కోసం కూడా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.






అయితే ఆదిత్య 369 చిత్రం టైమ్ ట్రావెల్ సైన్స్ ఫిక్షన్ మూవీగా తెరకెక్కి అప్పట్లో ప్రేక్షకులకి మంచి వనోదం పంచింది. ఇప్పటికీ ఈ చిత్రం టీవీలో వస్తే ప్రేక్షకులు అస్సలు మిస్ కారు. అయితే శ్రీదేవీ మూవీస్ సంస్థ నిర్మించిన ఈ చిత్రాన్ని మూడు దశాబ్దాల తరువాత మరోసారి థియేటర్లలోకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేశారు. 4 కే డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో మరింత అధునాతనంగా ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనుకున్నారు. అయితే బాలయ్య అభిమానుల ఉత్సాహం చూసి ఈ చిత్రాన్ని వారం రోజుల ముందుగానే ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నట్లు నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ తెలిపారు.

ఏప్రిల్ 4న ఆదిత్య 369 చిత్రాన్ని భారీ ఎత్తున రీ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవలి కాలంలో చాలా మంది హీరోల సినిమాలు రీరిలీజ్ అయి మంచి విజయాన్ని సాధిస్తున్నాయి. ఇప్పుడు ఆదిత్య 369 చిత్రం రీరిలీజ్‌లో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయడం ఖాయం అని అంటున్నారు. ఇక ఈ మూవీలో శ్రీకృష్ణదేవరాయలుగా, కృష్ణ కుమార్‌గా రెండు విభిన్న పాత్రల్లో నందమూరి బాలకృష్ణ అద్భుతంగా నటించి మెప్పించారు. ఈ చిత్రం తెలుగు చలన చిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు అద్భుతంగా తెరకెక్కించారు. ఇప్పుడు ఈ చిత్రం టెక్నికల్ హంగులతో మరింత గొప్ప అనుభూతిని అందించేలా రీరిలీజ్‌కి సిద్ధమైంది ఆదిత్య 369. మరి అభిమానులు డేట్ గుర్తుంది కదా. ఏప్రిల్ 4న రిలీజ్ అయ్యే ఈ సినిమాని అస్సలు మిస్ కాకండి.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com